## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

شَهۡرُ رَمَضَانَ الَّذِیۡۤ اُنۡزِلَ فِیۡهِ الۡقُرۡاٰنُ
هُدًی لِّلنَّاسِ وَبَیِّنٰتٍ مِّنَ الۡهُدٰی
وَالۡفُرۡقَانِ ۚ فَمَنۡ شَهِدَ مِنۡکُمُ الشَّهۡرَ
فَلۡیَصُمۡهُ ؕ

**అనువాదం:** మానవులకు హితోపదేశముగా సృష్టమైన నిరూపణములతో నత్యానత్యముల తారతమ్యమును వివరించు ఆంశములతో, ఖుర్ఆన్ రమజాన్ మాసములో అవతరింపబడెను. కనుక మీలో ఎవరైన ఈ మాసమును పొందినచో ఉపవాస నియమమును పాటించవలెను. **(బఖరహ్ : 186).**


بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ — نَحۡمَدُهٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِهِ الۡکَرِیۡمِ — وَعَلٰی عَبۡدِهِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰهُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** **Qadian**

సంపుటి: **08**

సంచిక : **13,14,15,16**

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**30 మార్చి 2023 క్రీ, శ, 06 ఏప్రిల్ 2023 క్రీ, శ. 13 ఏప్రిల్ 2023 క్రీ, శ. 20 ఏప్రిల్ 2023 క్రీ, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِكۡ لَنَا فِیۡ عُمُرِهٖ وَاَمۡرِهٖ۔

---

فَمَنۡ شَهِدَ مِنۡکُمُ الشَّهۡرَ فَلۡیَصُمۡهُ ؕ

**కనుక మీలో ఎవరైనను ఈ మాసమును పొందినచో ఉపవాస నియమమును పాటించువలెయును.**

شَهۡرُ رَمَضَانَ الَّذِیۡۤ اُنۡزِلَ فِیۡهِ الۡقُرۡاٰنُ
هُدًی لِّلنَّاسِ وَبَیِّنٰتٍ مِّنَ الۡهُدٰی
وَالۡفُرۡقَانِ ۚ فَمَنۡ شَهِدَ مِنۡکُمُ الشَّهۡرَ
فَلۡیَصُمۡهُ ؕ وَمَنۡ کَانَ مَرِیۡضًا اَوۡ عَلٰی سَفَرٍ
فَعِدَّۃٌ مِّنۡ اَیَّامٍ اُخَرَ ؕ یُرِیۡدُ اللّٰهُ بِکُمُ
الۡیُسۡرَ وَلَا یُرِیۡدُ بِکُمُ الۡعُسۡرَ ۫
وَلِتُکۡمِلُوا الۡعِدَّۃَ وَلِتُکَبِّرُوا اللّٰهَ عَلٰی مَا
هَدٰىکُمۡ وَلَعَلَّکُمۡ تَشۡکُرُوۡنَ ﴿۱۸۶﴾
وَاِذَا سَاَلَکَ عِبَادِیۡ عَنِّیۡ فَاِنِّیۡ قَرِیۡبٌ ؕ
اُجِیۡبُ دَعۡوَۃَ الدَّاعِ اِذَا دَعَانِ ۙ
فَلۡیَسۡتَجِیۡبُوۡا لِیۡ وَلۡیُؤۡمِنُوۡا بِیۡ لَعَلَّهُمۡ
یَرۡشُدُوۡنَ ﴿۱۸۷﴾

అనువాదం: మానవులకు హితోపదేశముగా సృష్టమైన నిరూపణములతో, సత్యాసత్యముల తారతమ్యమును వివరించు ఆంశములతో ఖుర్ఆన్ రమజాన్ మాసములో అవతరింపబడెను. కనుక మీలో ఎవరైనను ఈ మాసమును పొందినచో ఉపవాస నియమమును పాటించువలెయును. అనారోగ్యముగా నున్నవారు, ప్రయాణంలో ఉన్నవారు తదుపరి రోజులలో ఉపవాస నియమును పాటించవలెను. అనారోగ్యముగా ఉన్నవారు, ప్రయాణంలో ఉన్నవారు, తదుపరి రోజులలో ఉపవాస నియమును పాటించి ఆ సంఖ్యను పూర్తి చేయవలెను. మీకు సౌకర్యము కల్గించుట అల్లాహ్ ఉద్దేశము. మీకు కష్టము కల్గించుట కాదు. కనుక (సౌకర్యముతో) సంఖ్యను పూర్తి చేయుడు. మీరు కృతజ్ఞులగుటకు అతడు ప్రసాదించిన హితోపదేశముతో అల్లాహ్ మహిమన కొనియాడుడు.

నన్ను గూర్చి నా దాసులు నిన్ను ప్రశ్నించునప్పుడు నిశ్చయముగా నేను సమీపంలోనే ఉండెదను. నన్ను పిలుచుచు ప్రార్ధించు వారి ప్రార్ధనకు నేను సమాధానమును ఇస్తాను. కనుక వారు సన్మార్గమునవలంభించుటకు సావధానులై నా ఆదేశమును వినవలెయును. నా యందు విశ్వాసముంచ వలెయును.

(బఖరహ్: 186-187)

**కావున ప్రతీది అల్లాహ్‌తాలానే యాచించవలెను. అల్లాహ్ తాలా సర్వాధికారములు గలవాడు. ఒకవేళ అతడు కోరుకున్నచో ఒక బక్కపల్చని వ్యక్తికి కూడ ఉపవాస భాగ్యమును ప్రసాదించును.**

ఉపదేశము: హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దీ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.

సయ్యిదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

తమ సామర్థ్యం మేరకు దేవుని హక్కులను చెల్లించుటయే మానవుని ప్రధాన బాధ్యత కావలెయును. ఉపవాసమును గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. వ అన్ తసూము ఖైరుల్లకుం అనగా ఒకవేళ మీరు ఉపవాసంను పాటించినచో అది మీ కొరకు లాభదాయకముగానే ఉండును.

ఒకసారి నా మనస్సులో ఫిదియాను ఎందుకు నిర్ణయించడం జరిగింది? అని ఒక ఆలోచన వచ్చింది. ఆలోచించగా అనుగ్రహం పొందడం కోసమే అని అర్థమైనది. తద్వారా ఉపవాసములు ఉండు శక్తి లభించును. అల్లాహ్ తాలాయే శక్తిని అనుగ్రహించువాడు. కావున ప్రతీది అల్లాహ్‌తాలానే యాచించవలెను. అల్లాహ్ తాలా సర్వాధికారములు గలవాడు. ఒకవేళ అతడు కోరుకున్నచో ఒక బక్కపల్చని వ్యక్తికి కూడ ఉపవాస భాగ్యమును ప్రసాదించును. కావున ఫిదియా యొక్క ఉద్దేశము కూడ ఇదియే. శక్తి లభించును. ఇది అల్లాహ్ తాలా అనుగ్రహం వలనే సాధ్యమవుతుంది. కావున నాకు స్పష్టముగా తెల్సిన విషయమేమనగా (మానవుడు) ఈ విధముగా దుఆ చేయవలెను. ఓ అల్లాహ్! ఇది నీ శుభప్రదమైన మాసము. నేను దీని శుభములను కోల్పోవచ్చును. వచ్చే సంవత్సరం వరకు ప్రాణాలతో ఉంటానో లేదో ఎవరికి తెలుసును. తప్పిపోయినా ఉపవాసములను పూర్తి చేస్తానో చేయనో ఎవరికి తెలుసును. అని అల్లాహ్ నుండి శక్తిని యాచించినచో ఇలాంటి మనస్సుకు బలాన్ని చేకూర్చుతాడు అనే నమ్మకం నాకు కల్గుతుంది.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 563, ప్రచురణ ఖాదియాన్ 2003)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

قَالَ النَّبِیُّ صَلَّی اللّٰهُ عَلَیۡهِ وَسَلَّمَ : مَنۡ لَمۡ یَدَعۡ قَوۡلَ الزُّوۡرِ وَالۡعَمَلَ بِهٖ فَلَیۡسَ لِلّٰهِ حَاجَةٌ فِیۡ اَنۡ یَدَعَ طَعَامَهٗ وَشَرَابَهٗ۔

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఎవరైతే అబద్ధములు ఆడుతూ, అబద్ధముపై ఆచరించడాన్ని వదిలి వేయరో అలాంటి వారు ఆకలి దప్పికలతో ఉండడం అల్లాహ్ తాలాకు ఏ మాత్రం అవసరం లేదు. అనగా వారు ఉపవాసములు ఉండడము వ్యర్థమన బడుతుంది.

(బుఖారి కితాబుస్సియాము)

عَنۡ طَلۡحَةَ بۡنِ عُبَیۡدِ اللّٰهِ رَضِیَ اللّٰهُ عَنۡهُ اَنَّ النَّبِیَّ صَلَّی اللّٰهُ عَلَیۡهِ وَسَلَّمَ کَانَ اِذَا رَاٰی الۡهِلَالَ قَالَ: اَللّٰهُمَّ اَهِلَّهٗ عَلَیۡنَا بِالۡاَمۡنِ وَالۡاِیۡمَانِ وَالسَّلَامَةِ وَالۡاِسۡلَامِ رَبِّیۡ وَرَبُّكَ اللّٰهُ، هِلَالُ رُشۡدٍ وَخَیۡرٍ۔

హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజియల్లాహ్ అన్హు ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఎప్పుడు నెలవంకను చూసిన కూడ ఈ దుఆను పఠించేవారు. ఓ మా అల్లాహ్! ఈ నెలవంకను శాంతి సామరస్యతలకు, ఆయురారోగ్యములకు నిదర్శనముగా మాపై ప్రతిరోజు ప్రకాశింపజేయుము. ఓ నెలవంకా! నా సంరక్షకుడు, నీ సంరక్షకుడు అల్లాహ్‌యే. నీవు మంచికి, శుభములకు, మార్గదర్శకానికి, ప్రయోజనాలకు నిలువెత్తు చంద్రుడిగా నిలువుము.

ఈ సంచికలో ...........


1) 20 జనవరి 2023 నాటి జుమా ప్రసంగం ..........2 పేజిలో.

2) లజ్న ఇమాఇల్లాహ్ (మహిళల) క్రొత్త శతాబ్ది ఆరంభము - మన బాధ్యతలు.....10 వ పేజిలో.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

అల్లాహ్ మార్గంలో ప్రాణాలను అర్పించు వారిని గూర్చి అల్లాహ్ తాలా వారు మృతులు కాదు, సజీవులు అని పేర్కొన్నాడు. అహ్మదియ్య జమాఅతులో గత 100 సంవత్సరాలకు పైబడి నుండి అల్లాహ్ తాలా మార్గంలో ప్రాణత్యాగాలను చేస్తు వస్తున్నారు. వారి త్యాగాలన్ని వ్యర్థమైపోవుతాయా?. పోవు. అల్లాహ్ తాలా అట్టి అమరుల స్థాయిని తన వాగ్దానం ప్రకారం పెంచుతూ పోతున్నాడు.

వివరాలకు వెళ్ళినచో బుకీనాఫాసూ దేశపు డోరి నగరంలో మహ్దీ ఆబాద్ అనే ప్రాంతంలో జమాఅతు గలదు. ఆ ప్రాంతంలో క్రొత్తగా జనజీవనం కొనసాగుతుంది. ఆ ప్రాంతంలో జనవరి 11వ తేదిన ఇషా నమాజ్ సమయంలో 9 మంది అహ్మదీయ ప్రముఖులను మస్జిద్ ప్రాంగణంలో మిగిలిన నమాజ్‌సల్పువారి ముందు ఇస్లాం అహ్మదియ్యతును వదిలివేయమని చెప్పినందుకు ఒక్కొక్కరిని కాల్చి అమరులను చేశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

ఉగ్రవాదులు ఇమాం ఇబ్రాహీం బదీగా గారిని మస్జిదు ప్రాంగణంలో నిలబెట్టి వారితో “ ఒకవేళ నీవు అహ్మదియ్యతును వదిలినచో మేము నిన్ను వదిలివేస్తాము ” అని అన్నారు. అప్పుడు ఇమాం గారు “ నా తలను తీయదల్చుకున్నచో తీయండి కాని నేను అహ్మదియ్యతును వదలను. మేము సత్యాన్ని స్వీకరించాము కావున వీడుట అసాధ్యము. విశ్వాసం ముందు ప్రాణానికి విలువలేదు ” అని సమాధానం ఇచ్చారు.

ప్రతి అమరుడికి సుమారుగా 3 తూటాలను కాల్చారు. ఆ 9 మంది అమర వీరులలో ఇద్దరు కవల సోదరులు కూడ ఉన్నారు. 8 మందిని కాల్చి చంపిన తరువాత చివరిలో 40 సంవత్సరాలు ఉన్నటు వంటి ఆగ్ ఉమరు ఆగ్ అబ్దుర్రహ్మాను గారిని పిలిచారు. వయస్సు పరంగా వీరే అందరి కంటే చిన్నవారు.

ఉగ్రవాదులు పని ముగించుకున్న వెంటనే మస్జిదు నుండి పారిపోలేదు. చాలా సమయం వరకు మహ్దీ ఆబాద్ ప్రాంతంలోనే తిరుగుతూ ఉన్నారు. సాయుధులు మస్జిదులో ఉన్న మిగిలిన వారితో కూడ మీరు అహ్మదియ్యతు ను వీడినచో బాగుంటుంది. మేము మరల వస్తాము, ఒకవేళ మీరు అహ్మదియ్యతును వీడకుండా ఉన్నచో లేదా ఈ మస్జిదును తెరుచుటకు ప్రయత్నించినచో మీ అందరిని అంతమొందిస్తాము అని భయపెట్టారు.

అల్ హాజ్ ఇబ్రాహీం బదీగా గారు ఇమాంగా కొనసాగుచున్నారు. వీరిని గూర్చి ముందుగానే ప్రస్తావించడం జరిగింది. వీరు వీరమరణం పొందునాటికి వీరి వయస్సు 68 సంవత్సరాలు. విద్యాభ్యాసం కోసం వీరు సౌది అరబ్‌లో కూడ నివాసం ఉన్నారు. తమాషిక్ బాషలో వీరు చాలా గొప్ప పండితులు. ఈ బాషలో వీరు ఖుర్ఆన్ మజీద్‌ను కూడ విశ్లేషించారు. వీరు 1999లో బైఅత్ చేశారు. అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు ముందు ఇమాం ఇబ్రాహీం బదీగా గారు ఎన్నో గ్రామాలకు ప్రధాన ఇమాంగా కొనసాగేవారు.

బుకీనాఫాసూకు చెందిన ప్రజలు నిజానికి కూడ చాలాగొప్ప ప్రజలు. అల్లాహ్ తాలా వారికి అహ్మదియ్యతును స్వీకరించు భాగ్యము కల్పించినందుకు నాకు చాలా సంతోషంగా ఉన్నది. బుకీనఫాసూ జమాఅతు సభ్యులలో నాకు కనిపించిన మార్పు చాలా ఆశ్చర్యాన్ని కల్గించింది.

రెండవ అమరుడు అల్ హసన్ ఆగ్ మలాఇల్ గారు. వీరు వీరమరణం పొందునాటికి 71 సంవత్సరాల వయస్సును కల్గియున్నారు. వృత్తి పరంగా వీరు రైతు. 1999లో అహ్మదియ్యతును స్వీకరించారు. ఆ గ్రామ ప్రారంభ అహ్మదీయులలో వీరు ఒకరు. మూడవ అమరుడు హుస్సేను ఆగ్‌మాలిఇల్ గారు ఇప్పుడు తెల్పినట్లుగా వీరే ఆ కవల సోదరుడు. వీరి వయస్సు కూడ 71 సంవత్సరాలు. వీరు కూడ 1999లోనే బైఅతు చేయు భాగ్యాన్ని పొందారు. ఆ గ్రామానికి చెందిన ప్రారంభ అహ్మదీయులలో వీరు కూడ ఒకరు.

అల్లాహ్ తాలా ఆ అమరుల స్థాయిని పెంచును గాకా!, వారి త్యాగాలకు ప్రతిఫలములను అందించుగాకా!, వాటి ఫలితముగా హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నిజమైన బోధనలు అతి త్వరలో ప్రపంచంలో విస్తరించడాన్ని మనం కూడ చూచునట్టి భాగ్యాన్ని పొందుదుము గాకా!. మూర్ఖత్వం ప్రపంచం నుండి కనుమరుగు అవునుగాకా!. ఏకేశ్వరుడైన అల్లాహ్ సామ్రాజ్యం ప్రపంచంలో స్థిరపడును గాకా!.

ఈ అమరుల జనాజలను నేను నమాజుల తరువాత చదువించుతాను. వీరితో పాటు మరో ఇరువురు మిత్రుల జనాజ నమాజులు కూడ గలవు. వారిలో ఒకరు డాక్టరు కరీముల్లాహ్ జేర్వీగారు. వీరు జనవరి 4వ తేదిన వీరు 83 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. రెండవ జనాజ అమతుల్లతీఫ్ హజేర్వీ గారిది. అనగా కరీముల్లాహ్ హజేర్వీ గారి శ్రీమతిగారే. వీరు జనవరి 6వ తేదిన తన భర్త మృతి చెందిన రెండవ రోజు 78 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 20 జనవరి 2023, (20 సులహ్ 1402 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

وَلَا تَقُوْلُوْا لِمَنْ يُّقْتَلُ فِيْ سَبِيْلِ اللّٰهِ اَمْوَاتٌ ؕ بَلْ اَحْيَآءٌ وَّلٰكِنْ لَّا تَشْعُرُوْنَ ○ وَلَنَبْلُوَنَّكُمْ بِشَيْءٍ مِّنَ الْخَوْفِ وَالْجُوْعِ وَنَقْصٍ مِّنَ الْاَمْوَالِ وَالْاَنْفُسِ وَالثَّمَرٰتِ ؕ وَبَشِّرِ الصّٰبِرِيْنَ ○ الَّذِيْنَ اِذَآ اَصَابَتْهُمْ مُّصِيْبَةٌ ۙ قَالُوْٓا اِنَّا لِلّٰهِ وَاِنَّآ اِلَيْهِ رٰجِعُوْنَ ○ (البقرة:155-157)

అల్లాహ్ ఆశయము కొరకు అమరులైన వారిని మృతులుగా భావించవలదు. (వారు మరణించలేదు) వారు సజీవులైయున్నారు. కాని మీకు మాత్రము తెలియదు. మీకు భయమును గొలిపి, మిమ్ములను ఆకలికి ఆడలించి, ధనహీనతను కల్పించి, ప్రాణప్రియులను ఎడబాపి, పక్వ ఫలములు లేకుండా చేసి మేము మిమ్ములను తప్పక పరీక్షింతుము. శాంత చిత్తులకు (ఈ ) శుభసందేశము నందించుము. వారికి విపత్కరమైన పరిస్థితి ఏర్పడినప్పుడు వారు “ మేము నిశ్చయముగా అల్లాహ్ వారలమే, మేము నిశ్చయముగా అతనివైపునకే తిరిగి పోవువారము” అని అందురు. (బఖ్రాహ్:155-157)

అల్లాహ్ మార్గంలో ప్రాణాలను అర్పించు వారిని గూర్చి అల్లాహ్ తాలా వారు మృతులు కాదు, సజీవులు అని పేర్కొన్నాడు. అహ్మదియ్య జమాఅతులో గత 100 సంవత్సరాలకు పైబడి నుండి అల్లాహ్ తాలా మార్గంలో ప్రాణత్యాగాలను చేస్తు వస్తున్నారు. వారి త్యాగాలన్ని వ్యర్థమైపోవుతాయా?. పోవు. అల్లాహ్ తాలా అట్టి అమరుల స్థాయిని తన వాగ్దానం ప్రకారం పెంచుతూ పోతున్నాడు. అదే విధముగా జమాఅతుకు గతంలో కంటె ఎక్కువగా అభివృద్ధిని కూడ కల్పించును. ఈ అమరులు పరలోకములో ఆయా స్థానాలనే పొందుదురు. వారి స్థాయి, అంతస్థులు క్రమక్రమంగా పెరుగుతూ పోతుంటాయి. ఈ క్రమంలో ఈ ప్రపంచంలో వారి పేర్లు కూడ ఎల్లప్పటికి చిరస్థాయిగా నిలిచిపోతుంటాయి. వారు అల్లాహ్ తాలా మార్గంలో ప్రాణాలను అర్పించి కేవలం తమ కోసమే కాకుండా జమాఅతుకు కూడ జీవనాధారముగా నిలుస్తున్నారు. ఈ విధముగానే వారు తమ తదుపరి వారి జీవనానికి, ప్రగతికి కారణమవుతున్నారు. అలాంటప్పుడు వారు మృతులుగా ఎలా భావించబడుతారు. ఈ ప్రాణ త్యాగపు పరంపర హజ్రత్ రాజకుమారులు సయ్యదు అబ్దుల్లతీఫ్ గారి ప్రాణ త్యాగంతో ప్రారంభమై, అహ్మదియ్య జమాఅతులో సాధారణముగా అఫ్గానిస్తాన్ మరియు భారత ఉపఖండపు భాగంలో మొదటి అమరత్వంగా చేరింది. ఆఫ్రీకాలో కూడ ఒక స్వచ్ఛమైన అహ్మదీయుడు కాంగోలో తమ ప్రాణాలను కేవలం జమాఅత్ కొరకు 2005లో అర్పించినాడు. కాని కొన్ని రోజుల క్రితం ఆఫ్రీకా ఖండానికి చెందిన బుకీనాఫాసు దేశపు విధేయులు, విశ్వాసులు, స్వచ్ఛత గలవారు, నమ్మకస్తులు అయినా జమాఅతు సభ్యులు కూడ సామూహికముగా చూపించిన ఆదర్శం చాలా ఆశ్చర్యకరమైనది, అసాధారణమైన ఉదాహరణగా నిలిచింది.

మసీహ్ మౌవూద్ (అ) గారి సత్యనిదర్శనాన్ని తిరస్కరించి, ఈసా అలైహిస్సలాం ఆకాశంపై సజీవంగా ఉన్నారని, ఆకాశం నుండి తిరిగి వస్తారని విశ్వసించినచో ప్రాణాలతో వదిలి వేస్తామని వారికి అవకాశం కల్పించినప్పటికి పర్వతాల కంటే పటిష్టముగా ఉన్నటు వంటి వారి విశ్వాసం గల ఆ విశ్వాసభరిత, నమ్మకప్రియులు వారికి "ప్రాణాలు ఒక రోజు పోతుంటాయి. ఈ రోజు కాకపోతే రేపు, వీటిని కాపాడుకోవడం కోసం మేము మా విశ్వాసంతో వ్యాపారం చేయలేము , మేము చూసిన సత్యతను మేము ఎన్నడు వదిలివేయము " అని సమాధానం ఇచ్చి వారు ఒకరి తరువాత మరొకరు తమ ప్రాణాలను అర్పించారు.

వారి భార్యపిల్లలు కూడ వారి ప్రాణత్యాగాలను చూస్తున్నారు కాని, వారిలో ఒక్కరు కూడ ఆర్తనాధాలు చేయలేదు.

ఈ ప్రజలు తమ ప్రాణాలను అర్పించి కేవలం ఆఫ్రీకా ఖండంలోనే కాకుండా అహ్మదియ్య ప్రపంచంలోనే ఒక నూతన చరిత్రను రచించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో రాజకుమారులు హజ్రత్ అబ్దుల్లతీఫ్ గారు ప్రాణ త్యాగం చేశారు. ఆ తరువాత వీరు తమ ఈ ప్రాపంచిక జీవితాన్ని త్యాగం చేసి శాశ్వత జీవితాన్ని పొందువారైనారు. వారు తమ ప్రాణాలను, ధనమును, సమయాన్ని త్యాగం చేస్తామని వాగ్దానం చేశారు. కావున వారు అట్టి వాగ్దానాన్ని ఎంత గొప్పగా నెరవేర్చినారనగా, తరువాత వచ్చినా కూడ ఆరంభకాలపు వారిలో కలిసిపోయారు. అల్లాహు తాలా వారిలోని ప్రతి ఒక్కరికి అల్లాహు మార్గంలో ప్రాణత్యాగం చేయువారికి అనుగ్రహించునట్టి శుభములను అనుగ్రహించుగాకా!.

ఇప్పుడు నేను సంక్షిప్తముగా అట్టి అమరుల జీవిత వివరాలను గూర్చి ప్రస్తావించుతాను. వీటి వలన వారి విశ్వాసపు పటిష్టతను గూర్చి కూడ మనకు తెలుస్తుంది. వివరాలకు వెళ్ళినచో బుకీనాఫాసూ దేశపు డోరి నగరంలో మహ్ది ఆబాద్ అనే ప్రాంతంలో జమాఅతు గలదు. ఆ ప్రాంతంలో క్రొత్తగా జనజీవనం కొనసాగుతుంది. ఆ ప్రాంతంలో జనవరి 11వ తేదిన ఇషా నమాజ్ సమయంలో 9 మంది అహ్మదీయ ప్రముఖులను మస్జిద్ ప్రాంగణంలో మిగిలిన నమాజ్‌సల్పువారి ముందు ఇస్లాం అహ్మదియ్యతును వదిలివేయమని చెప్పినందుకు ఒక్కొక్కరిని కాల్చి అమరులను చేశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

నివేదిక ప్రకారం ఇషా నమాజ్ సమయంలో నాలుగు మోటరు సైకిలులపై ఆయుధాలను ధరించిన ఎనిమిది మంది మస్జిద్‌కు వచ్చారు. ఈ ఆయుధాలు ధరించిన వ్యక్తులు అహ్మదియ్య మస్జిదుకు రావడానికి ముందు సమీపంలో ఉన్నటు వంటి వహాబీల మస్జిదులో ఉన్నారు. అక్కడ వారు మఘ్‌రిబ్ నుండి ఇషా నమాజు సమయం వరకు సమయాన్ని గడిపారు. కాని అక్కడ వారు ఎలాంటి నష్టాన్ని కల్గించలేదు. ఎందుకనగా వారు అహ్మదీయుల కోసమే వచ్చారు. ఈ ఉగ్రవాదులు అహ్మదియ్య మస్జిదుకు వచ్చినప్పుడు మస్జిదులో ఇషా నమాజు కొరకు అజాన్ ఇవ్వబడుతుంది. అప్పటి వరకు కొంత మందియే నమాజు కోసం వచ్చారు. మరి కొందరు వస్తున్నారు. అజాన్ పూర్తి అయినా తరువాత ఉగ్రవాదులు ముఅజ్జను ద్వారా " జమాఅతు సభ్యులు త్వరగా మస్జిదుకు రండి!. కొంత మంది వచ్చారు, వారు మాట్లాడాలను కుంటున్నారు" అని ప్రకటన చేయించారు. సభ్యులందరు సమావేశమైన తరువాత ఉగ్రవాదులు ఈ మస్జిదుకు ఇమాం ఎవరు? అని అడిగి తెలుసుకున్నారు.

అల్ హాజ్ ఇబ్రాహీం బదీగా గారు " నేనే ఈ మస్జిదు ఇమాం ను" అని చెప్పారు. అప్పుడు వారు తదుపరి ఇమాం ఎవరు? అని అడిగారు. అందుకు ఆగు ఉమరు ఆగు అబ్దుర్రహ్మాన్ గారు " నేనే తదుపరి ఈ మస్జిదు ఇమామను" అని చెప్పారు. నమాజు సమయం కాగానే ఇమాం ఇబ్రాహీం గారు ఉగ్రవాదులతో మమ్ములను నమాజు చేసుకోనివ్వండి అని అడిగారు. కాని వారు నమాజు చదువుకోవడానికి అనుమతినివ్వలేదు.

సాయుధులు ఇమాం గారితో అహ్మదియ్య జమాఅతు యొక్క సిద్ధాంతాలను గూర్చి చాలా ప్రశ్నలు వేశారు. ఇమాం గారు ఎంతో ధైర్యముగా సంతృప్తి కరమైన సమాధానాలను వారికి ఇచ్చారు. ఈ క్రమంలోనే ఇమాం గారు " మేము కూడ ముసల్మానులము , మేము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించుతాము " అని చెప్పారు.

అప్పుడు సాయుధులు "మీరు ఏ వర్గానికి చెందినవారు?" అని అడిగారు. అందుకు ఇమాం గారు " మేము అహ్మదియ్య ముస్లిం జమాఅతుకు చెందినవారము" అని సమాధానం ఇచ్చారు. మరల ఉగ్రవాదులు " మీ అభిమతం ప్రకారం హజ్రతు ఈసా అలైహిస్సలాం సజీవంగా ఉన్నారా? మృతి చెందారా?" అని అడిగారు. అందుకు ఇమాం గారు " హజ్రత్ ఈసా అలైహిస్సలాం మృతి చెందారు" అని సమాధానం ఇచ్చారు. కాని ఉగ్రవాదులు మాత్రం లేదు, ఈసా అలైహిస్సలాం ఆకాశంపై సజీవంగా ఉన్నారు. తిరిగి వచ్చి దజ్జాలును హతమార్చుతారు, ముసల్మానుల సమస్యలను పరిష్కరించుతారు" (వారు ఈ నమ్మకముతోనే ఉన్నారు) అని అన్నారు. ఆ తరువాత ఉగ్రవాదులు " ఇమాం మహ్ది ఎవరు?" అని అడిగారు. అందుకు ఇమాం గారు " హజ్రత్ మిర్జా గులాం అహ్మదు ఖాదియాని అలైహిస్సలాం గారు ఇమాం మహ్ది మరియు మసీహు మౌవూదు రూపంలో అవతరించినారు " అని తెలిపారు. ఈ విషయాలను విన్న తరువాత ఆ ఉగ్రవాదులు అహ్మదీయులు అసలు ముసల్మానులే కారు, ఖచ్చితమైన అవిశ్వాసులు అని పలికారు.

ఆ తరువాత ఆ ఉగ్రవాదులు ఇమాం గారిని మస్జిదు ప్రక్కన ఉన్నటు వంటి అహ్మదియ్య కుట్టు మిషన్ సెంటరుకు తీసుకపోయారు. అందులో హజ్రత్ మసీహు మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖలీఫాల చిత్రపటాలు గోడకు తగిలించి ఉన్నాయి. ఆ చిత్రపటాలను తీసుకొని వారు ఇమాం గారితో మరల మస్జిదుకు వచ్చారు. మరల ఆ చిత్ర పటాలను ఆధారం చేసుకొని ఇమాం ఇబ్రాహీం గారిని కొన్ని ప్రశ్నలు అడిగారు. ఇమాం గారు హజ్రత్ అఖ్దసు మసీహు మౌవూదు అలైహిస్సలాం , ఖలీఫాల పేర్లను వారికి చెప్పారు. ఒక్కొక్క చిత్ర పటాన్ని గూర్చి పూర్తిగా పరిచయం చేశారు. ఆపై " హజ్రత్ మసీహు మౌవూద్ అలైహిస్సలాం ఇమాం మహ్ది మరియు మసీహు మౌవూదుగా అవతరించారు" అని తెలిపారు. అందుకు వారు నవూజుబిల్లాహ్ " మిర్జా గులాం అహ్మదు గారి ప్రవక్తుత్వం అసత్యమైనది" అని అన్నారు. ఆ తరువాత ఉగ్రవాదులు మస్జిదులో ఉన్నటు వంటి నమాజుకు వచ్చిన ప్రజలలో పిల్లలను, యువకులను, వృద్ధులను వేరు వేరు బృందాలుగా కూర్చోబెట్టారు. ఆ సమయంలో పరదా వెనకాల 10 నుండి 12 మంది మహిళలు కూడ మస్జిదులోనే ఉన్నారు. ఉగ్రవాదులు వయస్సు ప్రకారంగా బృందాలను ఏర్పాటు చేసిన తరువాత పెద్ద వయస్సువారిని మస్జిదు ప్రాంగణంలోకి రమ్మని పిలిచారు. ఆ సమయంలో మొత్తం 10 మంది అన్సారులు అక్కడ ఉన్నారు. వారిలో ఒకరు అంగవైకల్యం గలవారు. ఆ వైకల్య వయోవృద్ధుడు కూడ మిగిలిన వయోవృద్ధులతో కలిసి బయటికి వస్తున్న తరుణంలో ఆ ఉగ్రవాదులు " నీవు ఎందుకు పనికి రావు, అక్కడే కూర్చొ" అని వారితో అన్నారు. కావున మిగిలిన 9 మంది వయోవృద్ధులు ప్రాంగణంలోకి వచ్చారు. ఉగ్రవాదులు ఇమాం ఇబ్రాహీం బదీగా గారిని మస్జిదు ప్రాంగణంలో నిలబెట్టి వారితో " ఒకవేళ నీవు అహ్మదియ్యతును వదిలినచో మేము నిన్ను వదిలివేస్తాము " అని అన్నారు. అప్పుడు ఇమాం గారు " నా తలను తీయదల్చుకున్నచో తీయండి కాని నేను అహ్మదియ్యతును వదలను. మేము సత్యాన్ని స్వీకరించాము కావున వీడుట అసాధ్యము. విశ్వాసం ముందు ప్రాణానికి విలువలేదు " అని సమాధానం ఇచ్చారు.

ఉగ్రవాదులు ఇమాం గారి మెడపై ఒక పెద్ద కత్తిని పెట్టి వారిని పడుకోబెట్టి మెడను కోయాలని చూశారు. కాని ఇమాం గారు అందుకు వ్యతిరేకించారు. పడుకొని

ప్రాణాలు వదలడం కంటే నిలబడి ప్రాణాలు వదలడమే ఉత్తమంగా భావిస్తున్నాను అని అన్నారు. అప్పుడు ఉగ్రవాదులు ఇమాం గారిని నిలబెట్టి తూటాలతో కాల్చి వారిని హతమార్చినారు.

అందరు కంటే ముందుగా ఇమాం అల్ హాజ్ ఇబ్రాహీం  బదీగా గారు అమరులైనారు.

ఇమాం గారిని దారుణంగా హతమార్చిన తరువాత ఉగ్రవాదులు " మిగిలిన ప్రజలు ప్రాణ భయంతో విశ్వాసంను వీడుతారు " అని భావించారు. కావున వారు తదుపరి అహ్మదియ్య వయోవృద్ధునితో అహ్మదియ్యతును వీడుతావా? లేకా నీకు కూడ ఇమాం గారికి పట్టించిన గతినే పట్టించాలా? అని అడిగారు.

ఆ మహోన్నతుడు ఎంతో ధైర్యముగా, వీరోచితముగా అహ్మదియ్యతును వీడడం జరుగదు. ఏ మార్గంలో నడుస్తూ మా ఇమాం గారు తమ ప్రాణాలను అర్పించారో మేముకూడ ఆ మార్గంలోనే ప్రాణాలను అర్పిస్తాము అని అన్నారు. అప్పుడు వారిని కూడ నిలబెట్టి వారి తలలో తూటాలను కాల్చి అమరుడిని చేశారు.

తదుపరి సభ్యులలో ఒక్కొక్కరితో కూడ మీరు ఇమాం మహ్దిని తిరస్కరించినచో, అహ్మదియ్యతును వీడినచో మేము మిమ్ములను ఏమి చేయము, ప్రాణాలతో విడిచి పెడతాము అని అన్నారు.

కాని అహ్మదియ్య మహోన్నతులందరు పర్వతం వలే విశ్వాస స్థిరత్వంను ప్రదర్శించారు. స్థిరత్వమును ప్రదర్శించడమే కాకుండా వారందరు ఎంతో ధైర్యాన్ని, వీరత్వాన్ని ప్రదర్శిస్తూ అమరత్వంను మెడకు చుట్టుకోవడాన్ని స్వీకరించారు. ఏ ఒక్కరు కూడ ఏ కొద్ది బలహీనతను ప్రదర్శించలేదు. అహ్మదియ్యత్‌ను తిరస్కరించలేదు. ఒకరి తరువాత  మరొకరు ప్రాణాలను అర్పిస్తూ అమరులైనారు. అంతేగాని ఏ ఒక్కరి విశ్వాసం చలించలేదు. అందరు ఒకరిని మించి మరొకరు ఖచ్చితమైన విశ్వాసాన్ని, వీరత్వాన్ని చూపారు. విశ్వాసపు పతాకాన్ని ఎగరవేశారు. అల్లాహు సన్నిధిలో తమ ప్రాణాలను అర్పించారు.

ప్రతి అమరుడికి సుమారుగా 3 తూటాలను కాల్చారు. ఆ 9 మంది అమర వీరులలో ఇద్దరు కవల సోదరులు కూడ ఉన్నారు. 8 మందిని కాల్చి చంపిన తరువాత చివరిలో 40 సంవత్సరాలు ఉన్నటు వంటి ఆగు ఉమరు ఆగు అబ్దుర్రహ్మాను గారిని పిలిచారు. వయస్సు పరంగా వీరే అందరి కంటే చిన్నవారు. ఆ ఉగ్రవాదులు వీరితో నీవు యవ్వనస్తుడవు. అహ్మదియ్యతును తిరస్కరించి నీ ప్రాణాలను కాపాడుకో అని అన్నారు. అందుకు వారు ఎంతో ధైర్యముగా  మా పూర్వీకులు ఏ మార్గంలో తమ ప్రాణాలను అర్పించారో ఆ మార్గం సత్యమైన మార్గం. కావున నేను కూడ మా ఇమాం మరియు ఇతర మహోన్నతుల అడుగుజాడలో నడుస్తూ విశ్వాసం కోసం నా ప్రాణాలను అర్పించుటకు సిద్ధముగా ఉన్నాను అని సమాధానం ఇచ్చారు. అందుకు ఉగ్రవాదులు వారిని కూడ దారుణంగా కాల్చి చంపారు.

రాజకుమారులు హజ్రత్ అబ్దుల్లతీఫు గారి వీరమరణంను గూర్చి ప్రస్తావించుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు తజుకిరతు ష్షహాదతైన్ లో ఒక దైవ స్వప్నాన్ని గూర్చి ఇలా పేర్కొన్నారు. " అల్లాహ్ తాలా చాలా మందిని వారి స్థానంలో నిలబెట్టును ".

(తజుకిరత్తుష్షహాదతైన్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 76)

హుజూర్ (అ) తమ దైవ స్వప్నానికి ఈ విధమైన అర్థాన్ని తెలిపారు. రాజకుమారుడి వీరమరణం తరువాత అల్లాహ్ తలా చాలా మందిని వారి స్థానంలో నిలబెట్టును.

ఇందుకు మనం సాక్ష్యం. అనగా నేడు ఆఫ్రీకాలో నివసించు వారు సామూహికముగా ఆ ఆదర్శాన్ని చూపించారు మరియు వారికి ప్రతిస్థానపు హక్కును చెల్లించారు.

ఉగ్రవాదులు మస్జిదుకు వచ్చి, ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకొని, అభిమతంపై వివరముగా చర్చించి, తాము అనుకున్నట్లుగా తమ పనిని ముగించుకొని మస్జిదు నుండి బయటికి వెళ్ళిపోయే వరకు సుమారు గంటన్నర సమయం పట్టింది. ఆ మధ్య సమయంలో పిల్లలు, మిగిలిన సభ్యులు ఎంతటి నరకయాతనను అనుభవించారో  దానిని అంచనవేయవచ్చును. వారి కన్నుల ముందే వారి పెద్దలను కాల్చి చంపారు. ఉగ్రవాదులు పని ముగించుకున్న వెంటనే మస్జిదు నుండి పారిపోలేదు. చాలా సమయం వరకు మహ్దీ ఆబాద్ ప్రాంతంలోనే తిరుగుతూ ఉన్నారు. సాయుధులు మస్జిదులో ఉన్న మిగిలిన వారితో కూడ మీరు అహ్మదియ్యతును వీడినచో బాగుంటుంది. మేము మరల వస్తాము, ఒకవేళ మీరు అహ్మదియ్యతును వీడకుండా ఉన్నచో లేదా ఈ మస్జిదును తెరుచుటకు ప్రయత్నించినచో మీ అందరిని అంతమొందిస్తాము అని భయపెట్టారు.

మహ్దీ ఆబాదులో జమాఅతు ఎప్పటి నుండి ప్రారంభమైనది?. దాని పరిచయం ఏమిటి? అని చూసినచో .....

ఈ క్రమంలో ఈ విధముగా వ్రాసారు: 1998 వ సంవత్సరము చివరిలో ఇక్కడ ఒక మిషను హౌజును నిర్మించారు. జమాఅతు వెగంగా అభివృద్ధి చెందినది. 1999వ సంవత్సరంలో తక్నేవెల్ అనే గ్రామానికి చెందిన అనేక మంది అహ్మదియ్యతును స్వీకరించారు. ఒక స్వచ్ఛమైన జమాఅతు బృంధం అక్కడ నివాసం ఏర్పర్చుకున్నది. ఆ గ్రామపు ఇమాం అల్ హాజ్ ఇబ్రాహీం బదీగా గారు అహ్మదియ్యతును స్వీకరించడానికి ముందు ఆ ప్రాంతంలోనే  చాలా పేరు ప్రఖ్యాతలు కల్గినటు వంటి ఒక వహాబి ఇమాంగా కొనసాగేవారు. వారు చాలా అధ్యాయణం చేసిన తరువాత బైఅతు చేసినారు. బైఅతు చేసిన తరువాత ఎంతో ఉత్సాహం కల్గిన ప్రచారకులుగా, వీరత్వం గల ముబల్లిఘ్‌గా,  సైనికుడిగా వెలుగొందారు. వారు ఇలా తెలిపారు. నేను ఇప్పటి వరకు ఎవ్వరికి చెప్పని ఒక విషయం ఉన్నది. అదేమిటనగా వారు బైఅత్ చేసిన తరువాత వారి మిత్రులు, కొందరు ఉలమాలు వారితో మీరు ఎందుకు విశ్వసించారు? అని అడిగారు. అందుకు వారు ఇలా సమాధానం ఇచ్చారు. నేను బంగారు గనులను చూశాను. వాటిని గూర్చి అల్లాహు మరియు అతని ప్రవక్త (స) ఆదేశాలు కూడ గలవు. ఆం హజ్రతు సల్లల్లాహు అలైహి వసల్లం గారి అహదీసులు కూడ పూర్తి అయినాయి. భవిష్యవాణులు కూడ పూర్తి అవుతున్నాయి. ఖుర్ఆన్ కరీం అందుకు సాక్ష్యాన్నిస్తున్నది. అలాంటప్పుడు నేను వాటిని తిరిస్కరించడం, వాటి నుండి దూరంగా ఉండడం ఎలా సాధ్యమవుతుంది?.

మొత్తానికి ఇమాం గారు చాలా పెద్ద విజ్ఞానవంతులు. ఆ గ్రామానికి చెందిన ప్రజలందరు తమాషిఖ్లు తెగకు చెందినవారు. కావున వారు తమాషిఖ్లు భాషలోనే మాట్లాడుతారు. తమాషిఖ్లు తెగకు చెందిన ప్రజలు సుమారుగా 2 లక్షల వరకు ఉంటుందని చెబుతారు. బుకీనాఫాసూ, నైజీరియా, మాలి, అల్ జీరియాలో ఈ ప్రజలు నివసిస్తుంటారు. 99.9 శాతం మంది ముసల్మానులే. అధికులు వహ్హాబీ అభిమతాన్ని చాలా ఖచ్చితముగా పాటిస్తుంటారు. తమాషిఖ్లు ప్రజలలో అహ్మదియ్యతును చాలా తక్కువ మందియే స్వీకరించారు. కాని బుకీనాఫాసూకు చెందిన మహ్దీ ఆబాద్‌కు చెందిన తమాషిఖ్లు ప్రజలు హజ్రత్ అఖ్దస్ మసీహు మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ చేయుటలో ముందంజలో ఉన్నారు. ఇప్పుడు వారు ఇంత పెద్ద త్యాగాన్ని చేసి తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని కూడ ఏర్పర్చుకున్నారు.

2004వ సంవత్సరలో ఈ ప్రాంతంలో బంగారు గనులు బయటపడ్డాయి. కావున మైనింగ్ కంపెనీ వారు ఆ గ్రామ ప్రజలకు మరొక ప్రాంతంలో నూతన గృహాలను నిర్మించి వారిని అక్కడికి మార్చినారు. అలా స్థావరాన్ని మార్చినవారిలో అధికులు అహ్మదీయులు. కొన్ని కుటుంబాలే ఇతరులవి. నూతనంగా ఏర్పడిన ఆ గ్రామము సుమారుగా అహ్మదియ్య గ్రామముగానే పేరుగాంచినది. కావున ఇబ్రాహీం గారు "ఈ నూతన గ్రామానికి పురాతన గ్రామపు పేరు పెట్టకూడదు" అని సలహా ఇచ్చారు. ఆపై వారు ఆ గ్రామానికి పేరు పెట్టండి అని నాకు లేఖ వ్రాసారు. కావున ఆ గ్రామానికి మహ్దీ ఆబాద్ అని నామకరణం చేయడమైనది. 2008లో ఇక్కడి ఐఏఏఏఈ ఆధ్వర్యంలో ఆదర్శగ్రామముగా రూపకల్పన చేశారు. మంచినీరు, విద్యుత్తు సౌకర్యాలను కూడ కల్పించడం జరిగింది. ఈ గ్రామము బుకీనాఫాసూయే గాకుండా ప్రపంచం మొత్తం మీద మొదటి ఆదర్శ గ్రామము ప్రాజెక్టుగా చెప్పుకోవచ్చును. ఆ ప్రాజెక్టు ఆధ్వార్యంలోనే గ్రామంలో మంచినీరు, విద్యుత్తు, కుట్టు మిషను పాఠశాల వంటి ఇతర సౌకర్యాలను కూడ ఏర్పాటు చేయడమైనది.

వారిని సమాధి చేయు అంశంను గూర్చి అక్కడి వారు ఈ విధముగా నివేదికను సమర్పించారు. ఉగ్రవాదులు మస్జిదులో సుమారు గంటన్నర పాటు సమయంను గడిపి, ఎంతగా భయంభ్రాంతులకు గురి చేశారనగా, ఏ ప్రాంతంలో హతమార్చినారో ఆ ప్రాంతంలోనే రాత్రిమొత్తం అమరుల శరీరాలు పడి ఉన్నాయి. ఎందుకనగా ఉగ్రవాదులు ఆ గ్రామాన్ని విడిచి బయటికి వెళ్ళలేదు. ఒకవేళ వారి పార్థివ దేహాలను అక్కడి నుండి కదిలించినచో ఎక్కడ కదిలించిన వారిని హతమార్చుతారో అని భయపడ్డారు. సమీపంలోనే ఒక ఆర్మీ క్యాంపు ఉన్నది. కావున ఘటనకు చెందిన సమాచారం వారికి అందించడం జరిగింది. కాని అక్కడి నుండి కూడ ఎవరు రాలేదు. ఉదయం వరకు కూడ ఎలాంటి సెక్యూరిటి పరమైన సిబ్బంధి రాలేదు. అమరులను జనవరి 12వ తేదిన ఉదయం 10 గంటలకు మహ్దీ ఆబాద్‌లో సమాధి చేశారు.

ఇప్పుడు ఒక్కొక్కరి సంక్షిప్త పరిచయాన్ని మీ ముందు ప్రస్తావించుతాను.

అల్ హాజ్ ఇబ్రాహీం బదీగా గారు ఇమాంగా కొనసాగుచున్నారు. వీరిని గూర్చి ముందుగానే ప్రస్తావించడం జరిగింది. వీరు వీరమరణం పొందునాటికి వీరి వయస్సు 68 సంవత్సరాలు. విద్యాభ్యాసం కోసం వీరు సౌది అరబ్‌లో కూడ నివాసం ఉన్నారు. తమాషిక్ బాషలో వీరు చాలా గొప్ప పండితులు. ఈ బాషలో వీరు ఖుర్ఆన్ మజీద్‌ను కూడ విశ్లేషించారు. వీరు 1999లో బైఅత్ చేశారు. అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు ముందు ఇమాం ఇబ్రాహీం బదీగా గారు ఎన్నో గ్రామాలకు ప్రధాన ఇమాంగా కొనసాగేవారు. ఆ ప్రాంతానికి చెందిన ఇతర ఉలమాలు వీరి వద్దకు వచ్చి కూర్చునేవారు. వీరి నుండి విద్యను నేర్చుకోవడం వారు తమ సౌభగ్యాముగా భావించేవారు. ఈ క్రమంలోనే సంవత్సరంలో ఒకసారి తప్పకుండా ఆయా ప్రాంత ఉలమాలు, ముఅల్లిములు, ఇమాంలు వీరి వద్దకు వచ్చి వీరి వద్ద ఉండి క్రొత్త క్రొత్త అంశాలను నేర్చుకునేవారు. కొన్ని సార్లు వారి సంఖ్య 500లకు పై బడి కూడ ఉండేది. వారందరు సుమారుగా వారం రోజుల పాటు వీరి వద్ద ఉండేవారు. ఒకవిధముగా చెప్పదలచినచో ఆ ప్రాంతపు ఇమాంలు, ఉలమాలు వీరి వద్దనే వార్షిక సమావేశాలను నిర్వహించేవారు. వీరి శిష్యులు ఇలా తెల్పేవారు. ఆయా రోజులలో కూడ ఇమాం గారు పదే పదే ఈ విషయాన్ని ప్రస్తావించేవారు. ఇప్పటి వరకు సత్యత బహిర్గతం కాలేదు. ఎందుకనగా సత్యాన్ని, నిజాన్ని విశ్వసించేవారు తక్కువ సంఖ్యలో ఉన్నారు. నేడు వందలాది మంది ఇమాంలు నా వద్దకు వచ్చి కూర్చుంటున్నారు.బాహ్యముగా తమను తాము ఒకరు మరొకరు ముసల్మానులుగా భావించుకుంటున్నారు. కాని సత్యత బహిర్గతం అయినప్పుడు నా వద్ద కొంత మందియే ఉంటారు. వారిలో అధికులు నా వద్ద నుండి వెళ్ళిపోతారు.

పుణ్యాత్ములు, నిష్టాపరులు, అవగాహన ఉన్నది. కావున కాలానుగుణముగా, ఆయా పరిస్థితులను అంచన వేసుకొని సత్యం బహిర్గతమవుతుంది. ఆ తరువాత ఏ విధముగానైతే ప్రవక్తలను తిరస్కరించారో అదే విధముగా వారు కూడ తమను తిరస్కరించుతారు అని గ్రహించారు.

మొత్తానికి వీరు తమ మనస్సులో ఎప్పుడు సత్యం బహిర్గతమైనా అప్పుడే స్వీకరించవలెనని బలంగా సంకల్పించుకున్నారు. ఈ క్రమంలోనే 1998లో డోరి ప్రాంతంలో అహ్మదియ్య మిషన్‌ను స్థాపించడం జరిగింది. కావున ఇమాం ఇబ్రాహీం గారి వద్దకు కూడ అహ్మదియ్య సందేశం చేరుకున్నది. ప్రచార కార్యక్రమాల నిర్వాహణలో ఒక మార్కెట్‌లో అల్ హాజ్ బదీగా గారు మొదటిసారిగా అహ్మదియ్య జమాఅతును గూర్చి విన్నారు. అహ్మదీయులు మసీహ్ మరణించినట్లు విశ్వసించుతారని, మసీహ్ మరియు మహ్ది అవతరించిన శుభవార్తను ఇస్తున్నట్లుగా తెలుసుకున్నారు. అందువలన ఇబ్రాహీం బదీగా గారు 7గురు సభ్యులతో కూడిన ఒక బృందంగా సత్యాన్వేషణ కోసం డోరి మిషన్ హౌజ్‌కు విచ్చేసారు. చాలా పరిశోధనలు జరిపిన తరువాత అహ్మదియ్య జమాఅతును స్వీకరించారు. ఆ ప్రాంతంలోనే మొదటి అహ్మదీయుడిగా వీరు పేరుగడించు భాగ్యాన్ని పొందారు.

పేద ప్రజలకు ఆశలు చూపించి వారితో బైఅత్ చేయించుకుంటున్నారు, వారికి ధర్మమును గూర్చి ఎలాంటి అవగాహన ఉండదు అని మన వ్యతిరేకులు ప్రచారం చేస్తుంటారు. కాని ఈ అమరులు వారి నోటికి తాళాలు వేశారు. వీరు అర్థం చేసుకున్న తరువాతనే సత్యాన్ని స్వీకరించారు. ఆ తరువాత త్యాగస్ఫూర్తి యొక్క అత్యున్నత ఉదాహరణను నెలకొల్పినారు.

మొత్తానికి ఇబ్రాహీం గారిని గూర్చి చాలా వ్రాసి పంపారు. ముందుగానే కొన్ని విషయాలను ప్రస్తావించాను. వీరు జమాఅతు యొక్క ధైర్యవంతులైన సైనికులు. ఎలాంటి భయాందోళనలు లేకుండా ప్రచారం చేసేవారు. నిజముగా చెప్పాలనుకున్నచో వీరు అంకిత భావంగల అహ్మదీయులు. వీరి ప్రచార కార్యక్రమాల వలన ఆ ప్రాంత ప్రజలందరికి అహ్మదియ్య జమాఅతు సందేశం చేరుకున్నది. ఎన్నో ప్రాంతాలలో జమాఅతు స్థాపించబడింది. వీరు ఎంతో ఉత్సాహంగా జమాఅతు కార్యక్రమాలలో పాల్గొనేవారు. అహ్మదియ్యతును స్వీకరించుటకు ముందు వీరు తమ సిద్ధాంతం మేరకు వహబీయేతరులందరిని అవిశ్వాసులుగా భావించేవారు. టీ.వి చూడడం, ఫుట్‌బాల్ ఆటలు ఆడడం, చూడడం, పాఠశాలకు వెళ్ళడం, ఫోటోలు దిగడం వంటివి అన్నియు వారి దృష్టిలో నిషేదిత అంశాలుగా ఉండేవి. వహబీలు ఇలాంటి విశ్వాసాలనే కల్గియుంటారు. కాని వీరు అహ్మదియ్య జమాఅతును స్వీకరించిన తరువాత అలాంటి తప్పుడు భావాల నుండి తమను తాము కాపాడుకున్నారు. వాస్తవం ఏమిటి? అనే దానిని ప్రజలకు విడమర్చి చెప్పారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ గారి కాలంలో అనగా 2000 సం॥లో వీరు మొదటి సారిగా యు.కే వార్షిక జల్సాలో పాల్గొను భాగ్యమును పొందారు.

వారికి ప్రచారం చేయాలనే ఉత్సాహం విపరీతముగా ఉండేది.

అహ్మదియ్యతును స్వీకరించుటకు ముందు కూడ వీరు చాలా పేరు ప్రఖ్యాతలు కల్గినవారు, అనేక గ్రామాలకు ప్రధాన ఇమాంగా కొనసాగేవారు. అహ్మదియ్యతును స్వీకరించిన తరువాత వీరు తమను తాము ప్రచారం కోసం అంకితం చేసుకున్నారు. వీరు మరే ఇతర అంశాలను గూర్చి పట్టించుకునేవారు కాదని వారి నడవడిక ద్వారా తెలిసేది. వీరు ప్రచారం కోసం వాట్సప్ గ్రూపులను కూడ తయారు చేశారు. ఇలాంటి గ్రూపులో తమాషక్ ప్రజల కోసం కూడ వీరు ఒక ప్రత్యేక గ్రూపును తయారు చేశారు. ఈ గ్రూపులో మాలి, నైజీరియా, ఘానా, సౌది అరబ్, లీబియా, త్యోనుస్, ఆయివరికోస్ట్ వంటి దేశాల ప్రజలు సభ్యులుగా ఉండేవారు. వీరు నిరంతరం వారికి ప్రచారం చేసేవారు. రాత్రింభవళ్ళు ఆడియోల సందేశాలను రికార్డు చేసి పంపించేవారు. రాత్రింభవళ్ళు ఈ పనిలోనే నిమగ్నమై ఉండేవారు. ఈ క్రమంలో వీరు వ్యతిరేకతను ఎదుర్కొనేవారు. వ్యతిరేకులు వీరికి దూషణలు, తిట్లతో కూడిన సందేశాలను పంపేవారు. వారు వీరిని హత్య చేస్తాము అని భయపెట్టేవారు. అయినా కూడ వీరు ఎన్నడు ఎవరితో కూడ కోపంగా మాట్లాడేవారు కాదు. పైగా హత్య చేస్తాము అని బెదిరించేవారితో కూడ నేనే మీకు ఖర్చులకు డబ్బులు పంపిస్తాను, రండి, వచ్చి నన్ను చంపివేయ్యండి అని అనేవారు. పరిస్థితులు మారుతున్నప్పుడు వీరు ముబల్లిఘ్‌లు మరియు ముఅల్లిములు అందరితో మీరు ప్రచారాన్ని చేయండి . అంతేగాని పరిస్థితులు బాగా లేవు అందువలన మేము ప్రచారానికి వెళ్ళలేము అని అనకూడదు అని సూచించేవారు. మీడియా ద్వారా ప్రచారం చేయండి. ఎవరికైన ఫోన్‌లో నెట్ ప్యాకేజ్ కొరకు డబ్బులేనిచో నా నుండి తీసుకోండి అని కూడ చెప్పేవారు. సోషల్ మీడియాలో గ్రూపులు తయారు చేయండి. ఆపై ఇంట్లో కూర్చొని ప్రచార జిహాద్‌లో పాలు పంచుకోండి అని తెలిపేవారు. వీరికి ప్రచారం పట్ల ఎంతో ఉత్సాహం మరియు అమిత ఆసక్తి ఉండేది.

నాసిర్ సదూ సాహెబ్ గారు మురబ్బిగా కొనసాగుతున్నారు. వారు ఇలా వ్రాసారు. 1997లో నేను బుకీనోఫాసూ వచ్చాను. ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు నాకు ప్రచార కార్యక్రమాల బాధ్యతలను అప్పగించారు. కాని నాకు ఆ దేశపు భాష వచ్చేది కాదు. అందుకే ప్లానింగ్‌కోసమే మూడు నెలల సమయం గడిచిపోయింది. ఆ తరువాత గ్రామాలలో పర్యటనలు ప్రారంభించాము. వారి గ్రామానికి చెందిన ఇమాం వద్దకు కూడ వెళ్ళాము. వారికి మసీహ్ మరణం మరియు మసీహ్ మరియు మహ్దిల ఆగమనంను గూర్చి తెలియజేయగా ఇబ్రాహీం బదీగా గారు 7గురు సభ్యులతో కలిసి మన మిషన్ హౌజ్ డోరికి వచ్చారు. అక్కడ ప్రశ్నోత్తరాల కార్యక్రమము కొనసాగింది. వీరు మూడు రోజుల పాటు మా వద్దనే ఉన్నారు. ఈ మూడు రోజులు వారు పడుకోలేదు, నన్ను కూడ పడుకోనివ్వలేదు. ఆ తరువాత వారు వెళ్ళిపోయారు. ప్రతి రోజు ఉదయం నుండి రాత్రి వరకు సంభాషణల పరంపర కొనసాగుతూనే ఉండేది. తదుపరి వారం మరల వచ్చారు. తమ నూతన ఇమాం గారిని తీసుకవచ్చారు. అలా పరిశోధనల పరంపర మూడు నెలల వరకు కొనసాగింది. వారి అనేక ప్రశ్నలకు సమాధానం వారికి లభించింది. కాని వారు మాత్రం అహ్మదియ్యతును స్వీకరించు ఆలోచనను మాత్రం ఇంకా వ్యక్తపర్చలేదు. మొత్తానికి మరల ఇలా తెలిపారు. నేను ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారికి దుఆ కొరకు వ్రాస్తూ ఉండేవాడిని. ఒకరోజు ఇమాం గారు వచ్చారు, బైఅత్ ఫారంను పూరించారు. అప్పుడు నేను వారితో మీతో పాటు నిరంతరం వచ్చిన మిగిలిన వారు ఎక్కడ? వారు ఎప్పుడు స్వీకరిస్తారు? అని అడిగాను. అందుకు వారు వారందరు కూడ స్వీకరిస్తారు కాని అందరి కంటే ముందుగా నేను అహ్మదియ్యతును స్వీకరించాలని భావించాను. అందుకే నేను ముందుగా వచ్చాను అని సమాధానం ఇచ్చారు.

ఖిలాఫత్ పట్ల కూడ వారికి అమితమైన ప్రేమాభిమానాలు ఉండేవి.

బుకీనాఫాసు అమీర్ గారు ఇలా వ్రాసారు. సుమారు 45 గ్రామాలు వారి ఆధీనంలో ఉండేవి. వారు హజ్ కూడ చేశారు. అక్కడే ఉండి విద్యను అభ్యసించారు. అరబి భాషను చాలా బాగా అర్థం చేసుకునేవారు, మాట్లాడేవారు. ఆయా ప్రాంతంలో

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

వారు చాలా గొప్పగా ప్రచారం చేశారు. సైకిల్‌పై గ్రామాలకు వెళ్ళేవారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ ప్రాంతంలోని చాలా మంది అహ్మదీయ్యతు యొక్క తేజస్సుతో ప్రకాశించు భాగ్యాన్ని పొందారు. వారి వలన ఆ ప్రాంతానికి చెందిన గొప్ప గొప్ప ఉలమాలు కూడ అహ్మదియ్యతును స్వీకరించారు. ఆ ప్రాంతంలోని అనేక గ్రామాలు వారి ప్రచారం వలనే అహ్మదీయ్యతును స్వీకరించాయి. నేను ఎప్పుడు లండనుకు వచ్చినా కూడ ఖలీఫా గారు ఎలా ఉన్నారు? అని అడిగి తెలుసు కునేవారు. ఎంతో ప్రేమాభిమానాలను వ్యక్తపరిచేవారు.

మరల ఇలా వ్రాసారు. ఆ అభిమానానికి ఒక ఉదాహరణ ఏమిటనగా, వారికి ఉర్దూ రాకపోయినా కూడ ఎంటిఏలో ప్రసారమయ్యే బాలల ఉర్దూ కార్యక్రమాలను ఎంతో ఇష్టముగా అర్థమైనవారి వలే చూసేవారు. ఆపై ఆ కార్యక్రమాల కోసం కూర్చోవడం, చూడడం వంటివే నా విశ్వాసానికి, ప్రగతికి చాలా గొప్ప ఆధారం అని కూడ చెప్పేవారు.

ఆతిథ్య మర్యాదలు చేసేవారు, మౌనంగా ఉండేవారు. కాని జమాఅతు విషయంలో మాట్లాడవలసి వచ్చినచో ఎంతో ఉద్వేగభరితముగా సంభాషించేవారు.

ఒక ముబల్లిఘ్ వంటివారు. అహ్మదీయేతరులు వారితో వ్యక్తిగతంగా మరియు సమావేశ పరంగా చాలా వాదోపవాదాలు చేశారు. ప్రశ్నోత్తర కార్యక్రమాలను కొనసాగించారు.

మరల అక్కడి మరొక ముబల్లిఘ్ గారు ముహిబ్బుల్లాహ్ గారు ఇలా తెలిపారు. నాకు ఆ అమరులు వ్యక్తిగతంగా కూడ తెలుసు. ఎందుకనగా నేను ఆ ప్రాంతానికి పదే పదే వెళ్ళివస్తూ ఉంటాను. ఖిలాఫత్ పట్ల చాలా ఆప్యాయతను కల్గినవారు, ఆతిథ్య మర్యాదలు చేయువారు, విధేయత కల్గిన ప్రజలు వారు. మరల ఇలా తెలిపారు. ఆ గ్రామానికి చెందిన యువకులందరు ఉదయం నుండి సాయంత్రం వరకు పనుల కోసం వెళ్ళగా ఈ వృద్ధులు మాత్రం మస్జిద్ ముందు నిర్మించిన మిద్దేలపై కూర్చొని ఎంటిఏను చూసేవారు. మరల ఇలా తెలిపారు. వారు అమరులైన తరువాత ఒక నవయువకుడు వెంటనే నాకు ఫోన్ చేసి, ఈ విధముగా మా పెద్దలను హతమార్చినాడు అని తెలిపాడు. ఒకవేళ మీరు అహ్మదియ్యతును వీడినచో మేము మిమ్ములను విడిచి పెడుతాము అని వారితో ఉగ్రవాదులు అన్నారు. కాని వారందరు వీరమరణం పొందడానికే ప్రాధాన్యతను ఇచ్చారు. ఈ నవయువకుడు ఇలా అన్నాడు. ఒకవేళ వారు మా అందరిని హతమార్చుతాము అని బెదిరించిన కూడ మేము కూడ అహ్మదియ్యతును విడిచిపెట్టేవారము కాదు. వారు కేవలం 9 మంది అన్సారులు మాత్రమే. ఆ నవయువకుడు ఇలా అన్నాడు. వారు కేవలం 9 మంది వృద్ధులు మాత్రమే. కాని వారు మా అందరిని మహిళలను, యువకులను, పిల్లలను హతమార్చదలచిన కూడ మేము అహ్మదియ్యతును విడిచిపెట్టేవారము కాదు. ఇన్షా అల్లాహ్. ఆ సత్యవంతుల సంకల్పం ఇది. ఈ జమాఅతులో వారు జన్మించారు. పెద్దలు ఇలా శిక్షణను ఇచ్చినచో, ఇలాంటి ఆదర్శాలను చూపినచో అప్పుడే నవయువకులలో మరియు మహిళలలో ఈ ఉత్సాహం, విశ్వాసంలు పెరుగుతాయి.

ప్రాంతీయ ముబల్లిఘ్ మైయగా తేజాన్ గారు ఇలా తెలిపారు. ఇమాం ఇబ్రాహీం గారిని హత్య చేస్తాము అని బెదిరింపు వస్తుండేవి. వీరమరణం పొందడానికి కొన్ని రోజుల ముందు వారు నాతో ఈ విషయాన్ని ప్రస్తావించారు. నన్ను హత్య చేస్తాము అని బెదిరిస్తున్నారు. వారు నన్ను చంపుతారు. వారి ఉత్తమ వ్యవహారమును గూర్చి ఇలా తెలిపారు. వారు తమ కుటుంబ సభ్యులతో, బంధువు మిత్రులతో చాలా ఉత్తమముగా వ్యవహరించేవారు. అందరితో సానుభూతిగా ఉండడం వారి అలవాటు. ఇతరుల కోసం త్యాగాలు చేయడం, త్యాగస్ఫూర్తిని ప్రదర్శించడం వారి ప్రత్యేకత, విశిష్టత.

ఆ ప్రాంతంలో చాలా గౌరవమర్యాదలు గలవారు. ప్రజలు వారిని చాలా గౌరవించేవారు.

ఇబ్రాహీం గారు ఏదైన తీర్మాణం చేసినా కూడ, లేదా ఏదేని సలహా ఇచ్చిన కూడ ప్రజలు వారి తీర్పును, వారి సలహాను చాలా గౌరవించేవారు. మనస్ఫూర్తిగా ఆచరించేవారు. వారికి చాలా మంది శిష్యులు ఉన్నారు. వారిలో కొందరు పొరుగు దేశాలలో ఇమాంగా, ముఅల్లిములుగా సేవలందిస్తున్నారు. బుకీనా ఫాసూలో కూడ చాలా మంది ముఅల్లిములుగా, ప్రాంతీయ మిష్నరిలుగా సేవలందిస్తున్నారు. మరల ఇలా తెలిపారు. పుణ్యం మరియు నిష్టాపరతలో, సత్కార్యములలో ఇతరుల కంటే ముందు నిలబడి ఆదర్శముగా ఉండేవారు.

ఎప్పుడైనా ఏదైనా జమాఅతు కార్యాచరణను ప్రకటించినచో అందరి కంటే ముందుగా వీరే ఆ కార్యక్రమములో పాల్గొనేవారు. ఒకవేళ ఆర్థిక పరమైన ఏదైన ప్రకటన వెలువడినచో ఇతరుల కంటే ముందు వారే చెల్లించేవారు. జమాఅతు కార్యక్రమాలలో, జల్సాలలో, సమావేశాలలో, ఇతర కార్యక్రమాలలో ఎన్నడు కూడ వెనుకుండేవారు కాదు. 5 పూటల నమాజులను సల్పుటకు మస్జిదుకు వచ్చేవారు. తహాజ్జుద్‌ను సల్పేవారు. ఒకవేళ ఏదేని జమాఅతు కార్యక్రమములో పాల్గొనలేని పరిస్థితి ఏర్పడినచో అనగా అనారోగ్యముగా ఉన్నప్పుడు, ప్రయాణంలో ఉన్నప్పుడు అయా జమాఅతు కార్యక్రమాలకు అయ్యే ఖర్చులను వారే స్వయముగా భరించేవారు. వారికి రెండు పెళ్ళిలు జరిగాయి. ఆ ఇరువురితో వారికి అల్లాహ్ తాలా 11 మంది సంతానాన్ని అనుగ్రహించాడు.

ఖాలిద్ మహ్మూద్ మురబ్బి గారు ఇలా వ్రాసారు. ఈ ప్రజలు స్వచ్ఛత, విధేయతతో నిండియున్నారు. ఖిలాఫత్ పట్ల అంకితభావాన్ని, అభిమానాన్ని కల్గియున్నారు. 2008 ఖిలాఫత్ జూబ్లీ సంవత్సరం. నేను ఘూనా పర్యటనకు వెళ్ళినప్పుడు, జల్సా పాల్గొనుటకు వెళ్ళినప్పుడు బుకీనాఫాసూ మరియు మాలి నుండి వేలాది సంఖ్యలో అహ్మదీయులు నన్ను కలవడానికి వచ్చారు. ఆ సమయంలో ఘూనా జమాఅత్ వారు ఆతిథ్యం మరియు బసకు తగిన ఏర్పాట్లను చాలా బాగా చేసింది. అయినా కూడ డోరి నుండి వచ్చిన కొంత మంది అహ్మదీయులకు భోజనం అందడంలో ఆలస్యం అయినది. భోజనం లభించకపోవచ్చును. ఆ తరువాత వారికి రాత్రి చాలా ఆలస్యముగా బయటి నుండి తెప్పించి వడ్డించడం జరిగింది. అందుకు నేను వారి మురబ్బిగారితో వారు నన్ను కలవడానికి వచ్చినప్పుడు వారికి నా వైపు నుండి పొరపాటు జరిగిందని, వారిని నచ్చజెప్పని అన్నాను. అందుకు వారు ఇలా తెలిపారు. నేను వెంటనే వారిని కలిసి పొరపాటుకు చింతిస్తున్నారు అని తెలిపాను. మీ సందేశం వారికి చేరగానే అల్ హాజ్ ఇబ్రాహీం సదరు జమాఅతు గారు వారి సభ్యులతో కలసి ఒక్కసారిగా మేము వర్తమాన ఖలీఫాగారిని చూడడానికి, కలవడానికి వచ్చాము. మేము వారిని చూడగానే, కలువగానే మా ఆలసట మరియు ఆకలి మాయమైపోయాయి. ఎలాంటి ఫిర్యాదు లేదు. ఒకవిధముగా చెప్పదలచినచో మేము ఆ తరువాత అందరం ఒకచోట కూర్చొని హుజూర్ కలిసిన విషయంను గూర్చి ప్రస్తావించుకుంటూ ఆనందంతో పొంగిపోతున్నాము అని అన్నారు. మొత్తానికి ఆ సమయంలో నేను కూడ ఆందోళనకు గురైనాను. చాలా దూరం ప్రయాణించి వచ్చారు. వారిలో చాలా మంది సైకిలుపై ప్రయాణించి వచ్చారు. వారికి సరైన ఏర్పాట్లు కూడ చేయలేదు. వెంటనే సరైన ఏర్పాట్లు చేయించడం జరిగింది. కాని మరోవైపు వారి స్వచ్ఛత, విధేయతను చూడండి. ఆశ్చర్యమేస్తుంది. ఆ సమయంలో కూడ నాకు వారి నుండి ఈ సందేశమే అందినది. అప్పుడు కూడ వీరు ఎంతటి దృఢ విశ్వాసం కలవారు అని ఆశ్చర్యపోయాము.

అల్ హాజ్ మహ్మూద్ డీకో గారు ముఅల్లిము. వారు ఇట్లు తెలిపారు. షరీఫ్ ఔదా గారు బెనీన్ పర్యటనకు వచ్చారు. ఇమాం గారు బుకీనా ఫాసు నుండి రాత్రి మొత్తం బస్సులో సుమారు 1000 కిలో మీటర్లు ప్రయాణించి ఉదయం 3 గంటలకు అక్కడికి చేరుకున్నారు. సుమారు 30 గంటల పాటు ప్రయాణించారు. చాలా అలసిపోయ్యే ప్రయాణం. ఆ దేశంలో రోడ్లు కూడ మంచిగా ఉండవు. అయినా కూడ వారు చాలా ఉత్సాహవంతముగానే ఉన్నారు. ఆ తరువాత కూడ వారు ఇంకా చాలా దూరం ప్రయాణించవలసి ఉండెను. అయినా కూడ వారు వారితో కలిసి ప్రయాణించారు. అన్ని కార్యక్రమాలలో పాల్గొన్నారు.

వారికి జమాఅతు సేవ చేయాలనే ఉత్సాహం ఉండేది. బెనీన్‌లో మస్జిద్‌ను చూసి వారు చాలా సంతోషించారు. ఇలా అనేవారు. ఇక్కడ చూడండి! ఇది హజ్రత్

| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యనిదర్శనంనకు ఒక ఆధారం. అదే విధముగా అహ్మదీయేతరులతో వారు వాదోపవాదాలు చేశారు. అందులో వారు అరబిలో కూడ చాలా స్పష్టముగా, అనర్గళముగా ఉపన్యసించేవారు. షరీఫ్ ఔదా గారితో కూడ మౌల్వీలు చర్చలు జరిపారు. ఆ సమయంలో మౌల్వీలు ఏదో తప్పుడు మాట పలికినందుకు వీరి చాలా కోపం వచ్చింది. కావున వారు లేచి నిలబడి వారికి సమాధానం ఇవ్వాలనుకున్నారు కాని వారిని శాంతింపజేయగా వారు వెంటనే కూర్చుండిపోయారు. ఆ తరువాత అహ్మదీయేతరులు ఇలా అన్నారు. ఒకవేళ మీరు మిమ్ములను ముసల్మానులుగా భావించుకున్నచో మీరు మా వెనకాల నమాజును సల్పండి. అందుకు వారు నిలబడి వారితో ఇలా అన్నారు. ఎవరైతే మమ్ములను అవిశ్వాసులు అని అంటున్నారో, మన మరియు వర్తమాన ఇమాంను స్వీకరించుటకు సిద్ధముగా లేరో  వారి వెనకాల మేము ఎలా నమాజు సల్పగలము అని సమాధానం ఇచ్చారు. ఒకవేళ మీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఈ కాలపు ఇమాంగా స్వీకరించినచో మేము మీ వెనకాల నమాజును సల్పుతాము అని అన్నారు.

బెనీన్‌కు చెందిన ఒక పదవి విరమణ పొందిన ముఅల్లిము ఉన్నారు. వారు ఇలా తెలిపారు. వర్తమాన ఖలీఫాను అభిమానించుటలో వారు ఒక సజీవ నిదర్శనంగా నిలిచారు.

వారు ఇలా తెలిపేవారు. పాకిస్తానుకు చెందిన ముబల్లిఘ్ నాకు అహ్మదియ్యతు సందేశాన్ని అందించారు. నేను ఆ రోజు నుండే అహ్మదీయుడిని అయిపోయాను.

ప్రపంచ విజయం ఖిలాఫత్ వ్యవస్థతోనే ముడిపడి యున్నది, ఇదే సరైన మార్గమని, చనిపోవు వరకు ఈ సిద్ధాంతంపైనే స్థిరముగా ఉండాలని నేను నేర్చుకున్నాను.

ముఅల్లిము గారు మరల ఇలా తెలిపారు. వారు ప్రకటించిన విషయాన్ని వారు ఆచరించి చూపించారు.

మరల బెనీను కు చెందిన ప్రాంతీయ ముఅల్లిము ఈసా గారు ఇలా తెలిపారు. చాలా కాలం నుండి నాకు వారితో పరిచయం ఉన్నది. వారు ఎంత గొప్ప అహ్మదీయులు అనగా వారికి ఎవరితో కూడ ఎలాంటి విభేదాలు ఉండేవి కావు. ఎంత గొప్ప అహ్మదీయులు అనగా ప్రతి కార్యక్రమములో ముందుండేవారు. ప్రచారంలో, చందాలలో, అన్నింటిలో ముందుండేవారు. ఈ కారణం చేతనే, వారి వలనే మిగిలిన 8 మంది వృద్దులు కూడ వారిని అనుసరిస్తూ తమ ప్రాణాలను దేవుని సన్నిదిలో అర్పించారు.

బుకీనాఫాసూ జామిఆ ప్రిన్సిఫల్ గారు ఈ విధముగా వ్రాసారు: ఎవరో ఒకరు ఒక కలను చూశారు. అందుకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహురాబేహ్ రహ్మ అక్కడి అమీరుగారికి ఈ విధముగా సమాధానం పంపారు. " కల శుభప్రదమైనది. దీని అర్ధమేమనగా ఆ దేశ మట్టి సత్యాన్ని స్వీకరించుటకు సారవంతముగా ఉన్నది. నా పర్యటన తరువాత ఇన్షా అల్లాహ్ సత్యతను స్వీకరించి ప్రకాశవంతముగా వెలుగొందును. దేవుడు అలాగే చేయునుగాకా! " (లేఖ గౌ॥ ఎడిష్నల్ వకీలుత్తబ్షిరు గారు, లండన్, టి3360, తేది 19 జూను 1990)

నా తెలిసినంత వరకు ఖలీఫతుల్ మసీహురాబేహ్ రహ్మ గారి పర్యటన ఆ దేశంలో జరుగులేదు. మొత్తానికి నేను 2004లో పర్యటించాను. ఆ తరువాత ఇలా అన్నారు. మీరు కూడ వ్రాసారు. ఈ పర్యటన తరువాత " బుకీనాఫాసూ నేలపై విత్తిన అహ్మదియ్య విత్తనం అతి త్వరలోనే శాశ్వతమైన ఫలములను అందిస్తుందని నాకు కూడ పూర్తి నమ్మకం ఉన్నది.

బుకీనాఫాసూకు చెందిన ప్రజలు నిజానికి కూడ చాలాగొప్ప ప్రజలు. అల్లాహ్ తాలా వారికి అహ్మదియ్యతును స్వీకరించు భాగ్యము కల్పించినందుకు నాకు చాలా సంతోషంగా ఉన్నది. బుకీనఫాసూ జమాఅతు సభ్యులలో నాకు కనిపించిన మార్పు చాలా ఆశ్చర్యాన్ని కల్గించింది. రాబోయే రెండు మూడు సంవత్సరాలలో ఈ కాలపు వైభవోపేతమైన ఫలితాలను బహిర్గతం అగును అనే నమ్మకం నాకు కలదు. జమాఅతు కూడ చాలా వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఇన్షా అల్లాహ్. "    (లేఖ టి 9653, తేది 01 మే 2004)

నేను ఆ లేఖను నా పర్యటన తరువాత వ్రాసాను. ఆఫ్రీకాకు చెందిన బుకీనాఫాసూ అహ్మదీయులలో నేను ఒక ప్రత్యేకతను చూశాను. వారితో భేటి కార్యక్రమములో ప్రతి ఒక్కరు నన్ను ఆలింగనం చేసుకోవాలని ప్రయత్నించేవారు. వారిలో ఉన్నటు వంటి అభిమానం కూడ చూడదగినది. ప్రిన్సిఫల్ గారు ఇలా వ్రాసారు. మీరు వ్రాసినట్లుగానే ఈ రోజు మహ్ది ఆబాదుకు చెందిన స్వచ్ఛప్రియులుఅసాధారణమైన త్యాగాన్ని ఇచ్చి " నిజానికి చాలా గొప్ప వారు " అనే ఆంశంపై ముద్రను వేసి బలపరిచారు.

రెండవ అమరుడు అల్ హసన్ ఆగ్ మలాఇల్ గారు. వీరు వీరమరణం పొందునాటికి 71 సంవత్సరాల వయస్సును కల్గియున్నారు. వృత్తి పరంగా వీరు రైతు. 1999లో అహ్మదియ్యతును స్వీకరించారు. ఆ గ్రామ ప్రారంభ అహ్మదీయులలో వీరు ఒకరు. ఇబ్రాహీం గారితో కలిసి డోరి మిషన్‌కు వెళ్ళి పరిశోధనలు చేసిన బృందంలో కూడ వీరు కూడ ఉన్నారు. వారు బైఅతు చేసిన రోజు నుండి స్వచ్ఛత మరియు విధేయతలో అభివృద్ధి చెందుతూనే ఉన్నారు. ఖిలాఫత్ పట్ల కూడ చాలా ప్రేమాభిమానాలను చూపించేవారు. సామూహికముగా నమాజులను సల్పేవారు. తహాజ్జుదును సల్పేవారు. చందాలను క్రమం తప్పకుండా చెల్లించేవారు. తమ కుటుంబ సభ్యుల కోసం తమ ఒక ఆదర్శవంతమైన నడవడికను వదిలారు. ఒక విధముగా చెప్పదలచినచో వారు జమాఅతు కోసం ప్రాణాలను, ధనాన్ని, సమయాన్ని అసాధారణ విధముగా త్యాగం చేశారు. వారు బుకీనాఫాసూకు చెందిన నాలుగు, ఐదు బాషలను నేర్చుకున్నారు. అవి ఆ దేశ వివిధ ప్రాంతాలకు చెందిన బాషలు. అందువలన వారి ముఖచిత్రం ఆ ప్రాంత అన్ని గ్రామాలలో కనిపించేది. జల్సా సాలాన సమయాలలో ఇతర ప్రాంతాలకు బాషలు వచ్చినందున వారు వారితో త్వరగా కలిసి మెలసి పోయేవారు. ప్రజలు కూడ వారిని చాలా ఇష్టపడేవారు. వారి సాన్నిహిత్యంలో కూర్చున్నచో సురక్షితముగా భావించుకునేవారు. జమాఅతు నుండి ఎలాంటి ప్రకటన వెలువడిన వాటిలో ముందుండేవారు. గత సంవత్సరం జమాఅతు వైపు నుండి వఖ్ఫే ఆర్జి కొరకు పిలుపునివ్వగా మహిది ఆబాదులో అందరి కంటే ముందుగా వారు తమ పేరును వ్రాయించుకున్నారు. మహిది ఆబాదులో వారి సోదరుడు వీరు కవల పిల్లలు. గౌ॥ హుస్సేన్ ఆగ్ మాలిఇల్ గారు కూడ వీర మరణం పొందారు.

మూడవ అమరుడు హుస్సేను ఆగ్‌మాలిఇల్ గారు ఇప్పుడు తెల్పినట్లుగా వీరే ఆ కవల సోదరుడు. వీరి వయస్సు కూడ 71 సంవత్సరాలు. వీరు కూడ 1999లోనే బైఅతు చేయు భాగ్యాన్ని పొందారు. ఆ గ్రామానికి చెందిన ప్రారంభ అహ్మదీయులలో వీరు కూడ ఒకరు. అల్ హాజు ఇబ్రాహీం గారితో కలిసి డోరి మిషన్‌కు పరిశోధనల కోసం వెళ్ళిన వారిలో వీరు కూడ ఉన్నారు. ఘటన నాటికి వీరు మహది ఆబాదు యిక్క అన్సారుల్లాహ్ ఉపశాఖకు జయీమ్‌గా సేవలందించుచున్నారు. అన్సారు మిత్రులను చాలా చక్కగా క్రమశిక్షణలో పెట్టునట్టి ప్రత్యేకతను కల్గినవారు. వారిని జమాఅతు కార్యక్రమాలలో మరియు కార్యకలాపాలలో నిమగ్నం చేసేవారు. క్రమశిక్షణకు చెందిన అనేక కార్యక్రమాలను చేపట్టేవారు. మస్జిదును శుభ్రం చేయడం, ఇతర ప్రాంతాలలో శ్రమాధాన కార్యక్రమాలు చేపట్టడం వంటివి చేసేవారు. చందాలను క్రమం తప్పకుండా చెల్లించేవారు. 5 పూటల నమాజులను మస్జిదుకు వచ్చి సల్పేవారు. క్రమం తప్పకుండా తహాజ్జుద్ సల్పేవారు.  మహ్ది ఆబాదు దుర్ఘటనలో ముందుగా తెల్పినట్లుగా ఈ కవలలు అమరులైనారు. ఒకే రోజు ఈ ప్రపంచంలోకి వచ్చారు. ఒకే రోజు ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోయారు.

నాలుగవ అమరుడు హమీదు వాగు అబ్దుర్రహ్మాన్ గారు. వీరి వయస్సు 67 సంవత్సరాలు. వృత్తి పరంగా వీరు కూడ రైతు. వీరు కూడ 1999లోనే అహ్మదియ్యతును స్వీకరించారు. ఎంతో స్వచ్ఛమైన మనస్సు గలవారు. సున్నిత స్వభావం గలవారు. ఎల్లప్పుడు జమాఅతు కార్యక్రమాలలో  ముందుండే వారిలో

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి  మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



**SABIR BURQA HOUSE**
**ALL TYPES OF READYMADE BURQA**

ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును

CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

పరిగణించబడేవారు. ఏ కార్యక్రమం నుండి కూడ దూరంగా ఉండేవారు కాదు. ఒకవేళ ఉన్నచో ఏదో తీవ్రమైన ఇబ్బందులో లేదా అనారోగ్యముగా ఉన్నారని భావించేవారు. ఇమాం ఇబ్రాహీం గారి సహాయకులలో వీరు ఒకరుగా ఉండేవారు. తమ కుటుంబీకులను కూడ జమాఅతు వ్యవస్థతో ముడిపడి ఉండమని, జమాఅతు కార్యక్రమాలలో  పాల్గొనాలని సూచించేవారు. అహ్మదియ్య ఖిలాఫతుతో విధేయ పూర్వకముగా ఉండేవారు. ఎక్కువ సమయంలో మస్జిదులో గడిపేవారు. ఎంటిఏ కార్యక్రమాలను కూడ చూస్తుండేవారు.  ప్రత్యేకించి జుమా ప్రసంగాలను క్రమం తప్పకుండా చూసేవారు.  వినేవారు.

ఐదవ అమరుడు సులేహ్ ఆగ్ ఇబ్రాహీం గారు. వీరమరణం పొందునాటికి వీరి వయస్సు 67 సంవత్సరాలు. వృత్తి పరంగా వీరు కూడ రైతు. సామూహికముగా నమాజులను సల్పేవారు. క్రమం తప్పకుండా చందాలను చెల్లించేవారు.  అన్సారుల్లాహ్ ఉపశాఖలో ఉత్సాహవంతులైన సభ్యుడు.  స్వచ్ఛత కల్గిన జమాఅతు సభ్యుడు. ఇబ్రాహీం గారి సాన్నిహితులలో, మిత్రులలో వీరు ఒకరు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన విజ్ఞాన వంతులు. ధార్మిక, విజ్ఞాన పరమైన సంభాషణలు చేయడం వీరికి చాలా ఇష్టం. అన్సారు సభ్యులు ఎక్కడ విజ్ఞానపరమైన చర్చలు కొనసాగించిన వీరు అక్కడ ఉండేవారు. చాలా సున్నిత స్వభావం గలవారు, మంచి తత్వం గలవారు. చిన్నలను, పెద్దలను ప్రేమగా చూసుకునేవారు. ఇది వారి విశిష్ట లక్షణాలు. జల్సా సాలాన మరియు ఏదేని సమావేశాలలో పాల్గొన్నచో ఎవరి వద్దనైన కిరాయి ఖర్చులు లేనిచో లేదా తక్కువగా ఉన్నచో వారు కూడ పాల్గొనాలని వారికి తమ వైపు నుండి సహాయంను అందించేవారు. ఈ రోజులలో ఈ సంవత్సరంలో డోరి ప్రాంతం నుండి బయటికి వెళ్ళడం చాలా కష్టంతో కూడిన పని. ఎందుకనగా నలువైపుల ఉగ్రవాదులు ఉన్నారు. అయినా కూడ వారు ఎలాంటి ఆపదలను లెక్క చేయకుండా డిసంబర్ చివరిలో నిర్వహించబడే బుకీనాఫాసూ జల్సా సాలానలో మహ్ది ఆబాదు నుండి పాల్గొనేవారు.

మరల ఉస్మాను ఆగ్ సూదే గారు. వీరి వయస్సు 59 సంవత్సరాలు. స్వచ్ఛత గల మరియు అంకిత స్వభావం గల అహ్మదీయులు. జమాఅతు కొరకు ధన, సమయ త్యాగానికి ఎల్లప్పుడు ముందుండేవారు. చివరికి అల్లాహ్ తాలా వీరికి తమ ప్రాణాలను అర్పించు భాగ్యమును కల్పించాడు. మహ్ది ఆబాదు మస్జిదు ను నిర్మించుతున్నప్పుడు నీళ్ళు తీసుకొని వచ్చేవారు. నిర్మాణ పనులలో ప్రతి రోజు సహాకారాన్ని అందించేవారు. ముందుకొచ్చి పనులు చేసేవారు. నమాజులను తప్పకుండా సల్పేవారు. క్రమం తప్పకుండా చందాలను ఇచ్చేవారు. వారు సంపాదించుకొని వచ్చిన దానిలో నుండి ముందుగా చందాలను చెల్లించేవారు. ఇలాంటి స్వభావం కల్గినవారు రూపాయల కోసం బైఅతు చేస్తారా? వ్యతిరేకులు ఆరోపణలు చేస్తుంటారు. వృత్తిపరంగా వీరు ఒక వ్యాపారులు. చెప్పులను విక్రయించే వ్యాపారం చేసేవారు. ఎవరికైన చెప్పులు కొనుక్కునే స్థోమత లేనిచో లేదా నగదు తక్కువగా ఉన్నచో వారిని ఖాళి చెతులతో వెళ్ళనిచ్చేవారు కాదు. ఎవరిని కూడ ఉట్టి కాలుతో నడవనిచ్చేవారు కాదు. ఒకవేళ నగదు లేకున్నా, తక్కువగా ఉన్న పర్వాలేదు తరువాత ఇవ్వుము అని అనేవారు.

మరల ఆగ్ అలీ ఆగ్ మగోయిల్ గారు. వీరు 1970లో జన్మించారు. వీరు కూడ తన తండ్రితో కలిసి 1999లోనే అహ్మదియ్యత్‌ను స్వీకరించారు.  వృత్తి పరంగా వీరు కూడ రైతు. బిలారా గ్రామంలో అజాన్ ఇచ్చేవారు. కొన్ని రోజుల క్రితం ఉగ్రవాదుల చర్యల వలన వారు స్థానాంతం చేయవలసి వచ్చినందున వారు మహ్ది ఆబాదులో స్థిరపడ్డారు. చాలా స్వచ్ఛత గల అహ్మదీయులు. నమాజులను, చందాలను క్రమం తప్పకుండా చెల్లించేవారు. జమాఅతు కార్యక్రమాలన్నింటిలో ఎంతో ఉత్సాహాముగా ముందుకు వచ్చి పాల్గొనేవారు.

మరల మూసా ఆగ్ ఇద్రాయి గారు. అమరులయ్యేనాటికి వీరి వయస్సు 53 సంవత్సరాలు. వీరు వ్యవసాయం చేసుకునేవారు. జమాఅతు పనులలో, కార్యక్రమాలలో ఎంతో చురుకుగా పాల్గొనేవారు. అహ్మదీయ్యతును స్వీకరించుటకు ముందు వహాబి వర్గములో చాలా ఉత్సాహం కల్గిన సభ్యులుగా ఉండేవారు. నమాజులను చాలా శ్రద్ధతో సల్పేవారు, క్రమం తప్పకుండా తహాజ్జుద్‌ను సల్పేవారు. మఘ్‌రిబ్ నమాజుకు మస్జిదుకు వచ్చినచో ఇషా నమాజు తరువాతనే తిరిగి ఇంటికి వెళ్ళేవారు. మఘ్‌రిబ్ మరియు ఇషా సమయాలను మస్జిదులలోనే గడిపేవారు. దైవ స్మరణలో లీనమైపోయేవారు. వారిని గూర్చి ప్రతి ఒక్కరు నిజమైన విశ్వాసి అని, స్వచ్ఛత గల అహ్మదీయులు అని ఆచరణాత్మక సాక్ష్యాన్ని ఇచ్చేవారు. క్రమం తప్పకుండా నాకు కూడ వీరు దుఆ లేఖలను వ్రాసేవారు. వీరు ఇలా తెలిపేవారు. ఖలీఫా గారి కోసం నేను కూడ క్రమం తప్పకుండా దుఆలను చేస్తున్నాను.

తొమ్మిదవ అమరుడు ఆగ్ ఉమర్ ఆగ్ అబ్దుర్రహ్మాన్ గారు. వీరు అమరుడైన సమయానికి వీరికి 44 సంవత్సరాల వయస్సు. ముందుగా తెల్పినట్లుగా వీరిది అందరి కంటే చిన్న వయస్సు. వీరు కూడ 1999లో 20 సంవత్సరాల వయస్సులోనే అహ్మదియ్యతును స్వీకరించారు. ఆ తరువాత జమాఅతుతో అనుబంధంలో, విధేయతలో చాలా ప్రగతిని సాధించారు. మహ్ది ఆబాదు జమాఅతులో వీరు కూడ చాలా స్వచ్ఛత, అంకితభావం గల అహ్మదీయులుగా పేరుగడించారు. ఇమాం ఇబ్రాహీం గారి కనుసైగలలో నడుచుకునేవారు. మహ్ది ఆబాదుకు ఉమ ఇమాం గా కొనసాగేవారు. ఉగ్రవాదులు మస్దిదులోకి చొరబడిన తరువాత ఇమాం ఇబ్రాహీం గారిని గూర్చి అడిగిన తరువాత ఉప ఇమాం ఎవరు ? అని అడిగారు. అందుకు వీరు ఎలాంటి తడబాటు లేకుండానే నేనే అని సమాధానం ఇచ్చారు. వీరు ఎల్లప్పుడు మస్జిదుకు ముందుగా వచ్చేవారిలో ఒకరు. చాలా భక్తి శ్రద్ధలతో నమాజులు చేసేవారు. క్రమం తప్పకుండా తహాజ్జుదులను సల్పేవారు. మస్జిదుకు తమ పిల్లలను కూడ తీసుకవచ్చేవారు. వారి శిక్షణ కోసం చాలా శ్రద్ధను చూపేవారు. వారికి కూడ క్రమం తప్పకుండా నాకు లేఖలు వ్రాసే అలవాటు ఉన్నది. సైకిలు నడుపుటలో చాలా నేర్పు గలవారు. ఆ ప్రాంతంలో చాలా దూర ప్రాంతాల వరకు కూడ సైకిల్ పైనే ప్రయాణం చేసేవారు. నాలుగు సార్లు డోరి నుండి 265 కిలో మీటర్ల దూరంను ప్రయాణించి వాగాడోని నిర్వహించబడిన యువకుల సమావేశానికి చేరుకున్నారు. 2008వ సంవత్సరంలో ఖిలాఫతు జూబ్లీ జల్సా కోసం బుకీనా పాసూ నుండి ఘానా వరకు సైకిల్‌పై ప్రయాణించిన బృందంలో కూడ వీరు ఒకరు.

వీరి ప్రతి ఒక్కరిపేరు ముందు ఆగ్ అనే పదంను ఉండడాన్ని గూర్చి చూసినచో వారి గూర్చివచ్చిన నివేదికల దృష్ట్యా ఆ పదం యొక్క అర్థమేమనగా కుమారుడు. ఫలాన వ్యక్తి కొడుకు అని అర్థం. ఆగ్ ఫలాన, లేదా ఫలాన వ్యక్తి యొక్క ఫలాన కుమారుడు. ఫలాన ఫలాన వారి కుమారుడు.

మొత్తానికి వారిని గూర్చి మరల ఇలా వ్రాసారు. 8 మందిని అమరులను చేసిన తరువాత చివరిలో ఆగ్ ఉమర్ ఆగ్ అబ్దుర్రహ్మాన్ గారు మిగిలిపోయారు. వయస్సు పరంగా కూడ వీరు అందరి కంటే చిన్నవారు. ఉగ్రవాదులు వీరితో నీవు యుక్త వయస్సులో ఉన్నావు. అహ్మదియ్యతును తిరస్కరించి నీ ప్రాణాలను కాపాడుకొనుము అని సలహా ఇవ్వగా, అందుకు వీరు ఎంతో ధైర్యముగా ఏ మార్గంలో నడుస్తూ మా పూర్వికులు తమ ప్రాణాలను అర్పించారో, నేను కూడ మా ఇమాం మరియు పూర్వికుల అడుగుజాడలో నడుస్తూ విశ్వాసాన్ని కాపాడుకోవడం కోసం నా వైపు నుండి నేనుకూడ ప్రాణ త్యాగానికి సిద్ధముగా ఉన్నాను అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత ఆ ఉగ్రవాదులు ఎంతో నిరంకూశంగావారి ముఖముపై తూటాలను పేల్చి వారిని హతమార్చినారు.

బుకీనాఫాసూలో సాధారణంగా పరిస్థితులు సరిగాలేవు. ఉగ్రవాదులు చాలా ప్రాంతాలలో రక్తపాతాన్ని సృష్టిస్తున్నారు. కొన్ని రోజులకు ముందే దేనియా జమాఅతు ఖాయిద్ గారు కేంద్రానికి, సెంటర్, మిషన్ హౌజ్‌కు వచ్చారు. వారు ఇలా తెలిపారు. మా గ్రామంలో నేను ఒక దుకాణాన్ని నడుపుతున్నాను. ఒకరోజు ఉగ్రవాదులలో ఒకరు వారి దుకాణం వద్దకు వచ్చాడు. ఇది వేరొక ప్రాంతం. ఏదో కొనుగోలు చేయడానికి వచ్చాడు. అటు ఇటు చూశాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖలీఫాల ఫోటోలను ఆ దుకాణంలో ఉండడాన్ని చూశాడు. అతడు ఖాయిద్ గారిని వీరు ఎవరు? వీరి ఫోటోలను నీవు నీ దుకాణంలో ఎందుకు పెట్టుకున్నావు? అని అడిగాడు. అందుకు ఖాయిద్ గారు వీరు మసీహ్ మౌవూద్ మరియు వారి ఖలీఫాల ఫోటోలు అని సమాధానం ఇచ్చారు. అందుకు అతడు వీరు మసీహ్ మౌవూద్ కాదు. ముసల్మానులలో కొంత మంది ఏకమై ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వీరు ఆ వర్గీయులే. వీరు అవిశ్వాసులు అని అన్నాడు. వెళ్ళడానికి ముందు ఖాయిద్ గారిని బెదిరించి వెళ్ళాడు. ఈ ఫోటోలను ఇక్కడి నుండి తీసివేయుము. లేనిచో మరోసారి నేను వచిచనప్పుడు కూడ ఈ ఫోటోలు ఇక్కడే ఉన్నచో నీ సంగతి చెబుతాను అని కూడ అన్నాడు. కాని ఖాయిద్ గారు ఆ ఫోటోలను అక్కడే ఉండనిచ్చాడు. కొన్ని రోజుల తరువాత అతడు మరల వచ్చాడు. ఏదో కొనుగోలు చేస్తున్నాడు. అక్కడే ఉన్నటు వంటి ఫోటోలను చూశాడు. చూసి వెళ్ళిపోయాడు. మరల ఇలా తెలిపారు. ఖాయిద్ గారు మాకు ఈ  విషయాన్ని తెలిపారు. ఆ తరువాత మరికొన్ని ఫోటోలు కూడ అడిగి తీసుకున్నారు. వారు భయపడుటకు బదులుగా మిగిలిన ప్రాంతాలలో కూడ నేను ఆ ఫోటోలను అంటిస్తాను అని అన్నారు. అలా చాలా కాలం నుండి ఆ ప్రాంతం ఉగ్రవాదుల ఆదీనంలో ఉన్నది. ఆ ప్రాంతం ప్రభుత్వ ఆధీనంలో లేదు. ఆ ప్రాంతం మాలీ దేశపు సరిహద్దుతో కలుస్తుంది. మరోవైపు డోరి ప్రాంతం నైజీరియాతో కలుస్తుంది. ఇది ఒక ప్రాంతం.

ఈ ప్రాంతం ఈ విధముగా వారి ఆధీనంలో ఉన్నది.

మొత్తానికి వీరు అహ్మదియ్యతు యొక్క ప్రకాశించు నక్షత్రాలు. వారు తమ వెనుకాల ఒక ఆదర్శాన్ని వీడి వెళ్ళిపోయారు. అల్లాహ్ తాలా వారి సంతానాన్ని, పిల్లలను స్వచ్ఛతలో, విధేయతలో ముందుకు నడిపించుగాకా!. శత్రువులు వారిని హతమార్చి ఆ ప్రాంతంలో అహ్మదియ్యతును అంతం చేశామని భావిస్తున్నారు. కాని ఇన్షా అల్లాహ్ గతంలో కంటే ఎక్కువగా ఈ ప్రాంతంలో అహ్మదియ్యతు అభివృద్ధి చెందుతుంది, వ్యాపిస్తుంది.

అక్కడ ఉన్నటు వంటి నిర్వాహకులు, అమీరు గారు, అక్కడి ప్రభుత్వ ఉద్యోగులకు ప్రచార సందేశాన్ని అందించుటకు ప్రయత్నించాలి. వారికి కూడ సంతృప్తిని కల్పించాలి. అల్లాహ్ తాలా అమరుల వారసులకు సహనాన్ని, ధైర్యాన్ని ప్రసాదించు గాకా!. వారి పూర్వికులు ఏ ఉద్దేశం కోసం తమ ప్రాణాలను అర్పించారో ఆ ఉద్దేశాన్ని , ప్రాధాన్యతను అర్థం చేసుకొను భాగ్యాన్ని వారికి అనుగ్రహించుగాకా!. మొత్తానికి వివేకంతో, ప్రణాళిక బద్ధముగా అక్కడ కార్యక్రమాలను నిర్వహించాలి.

ఇందుకోసం నేను గతంలో కూడ వారికి సలహాలు ఇచ్చాను. అక్కడికి వెళ్ళండి, ప్రాంతీయ ప్రజలను కలవండి. ప్రణాళిక బద్ధముగా, వివేకంతో పనులు ప్రారంభించండి.

అమరుల కుటుంబాల అవసరాలను తీర్చండి. వారిని వారి కాళ్ళపై నిలబెట్టుటకు నాలుగవ ఖలీఫా కాలం నుండే సయ్యదినా బిలాల్ పేరుతో ఒక ఫండ్‌ను ఏర్పాటు చేయడమైనది. ఆ ఫండ్ ద్వారా అమరుల కుటుంబాలకు చేయుతను ఇవ్వడం జరుగుతుంది. నేడు ఈ దుర్ఘటన జరిగిన తరువాత కొందరు వ్యక్తి గతంగా మరికొందరు సంస్థల రూపంలో, జమాఅతు కూడ వారి అవసరాలను పూర్తి చేయుటకు కొంత నగదును పంపిస్తున్నది. ఇది వారి కోసమే. నిజానికి ఒకసారి వారి కోసం ఒక ఫండ్‌ను ఏర్పాటు చేసిన తరువాత ఎవరైనా ఎంత నగదునైన జమా చేయాలనుకున్నా కూడ వారు ఈ సయ్యదినా బిలాల్ ఫండ్‌లోనే జమా చేసినచో బాగుటుంది. ఆ తరువాత మేము ఈ నగదును జమా చేశాము అని కూడ తెలుపండి. ఇప్పుడు ప్రత్యేకించి మన లక్ష్యము డోరి మరియు మష్ది ఆబాదు అమరుల కోసం ఖర్చు చేయడం కావున కేంద్రము కూడ ఇందుకు అనుగుణముగానే సలహాలను అందిస్తుంది.

నగదు వచ్చిన రాకున్న అమరుల అవసరాలను కేంద్రమే పూర్తి చేయాలి. వారి మంచి చెడులను చూసుకోవాలి. కావున చూసుకోవడం జరుగుతుంది ఇన్షా అల్లాహ్. కాని ప్రజలు ఎవరైన సహాయం చేయదలచుకున్నచో వారు ఈ ఫండ్‌లో సయ్యదినా బిలాల్ ఫండ్‌లో ఆ నగదును జమా చేయండి. ఇది ఆ అమరుల కుటుంబాలపై మనం చేస్తున్న ఉపకారం కాదు. ఇది మన బాధ్యత. వారి అవసరాలను తీర్చుటకు ప్రయత్నించాలి. వారికి పూర్తిగా సహకరించాలి.

చివరిలో నేను హజ్రత్ అఖ్దసు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక ఉపదేశాన్ని చదివి వినిపిస్తాను. వారు (అ) ఇలా తెలిపారు. " అల్లాహ్ తాలా మిమ్ములను నాశనం చేస్తాడు అని భావించకండి. మీరు అల్లాహ్ హస్తాలతో ఈ భూమిపై విత్తబడిన విత్తనాలు. అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. ఈ విత్తనాలు పెరుగుతాయి, ఫలిస్తాయి. అన్ని వైపులకు ఈ శాఖలు వ్యాపిస్తాయి. ఇదోక మహా వృక్షముగా నిలుస్తుంది." ఇన్షా అల్లాహ్ . " కావున అల్లాహ్ వాక్కును విశ్వసించిన వారు అదృష్టవంతులు. మధ్యలో వచ్చే ఇబ్బందులకు భయపడకూడదు. ఎందుకనగా ఇబ్బందులు కూడ రావడం చాలా ముఖ్యం. త ద్వారా అల్లాహ్ మిమ్ములను పరీక్షించును." (అల్ వసియ్యత్ సంచిక, రూహాని ఖజాయిన్, సంపుటి 20, పుట 309)

కావున ఈ త్యాగాలు చేసిన వారు ఈ పరీక్షలో విజయాన్ని సాధించారు. ఇక మిగిలిన వారు కూడ తమ విశ్వాసాన్ని, నమ్మకాన్ని నిరూపించుకోవలసి ఉన్నది. మనం మన విశ్వాసంలో, నమ్మకంలో సంపూర్ణతను కల్గునట్టి భాగ్యాన్ని అల్లాహ్ తాలా వారికి కల్పించుగాకా!, మనకు కూడ కల్పించుగాకా!.

అల్లాహ్ తాలా ఆ అమరుల స్థాయిని పెంచును గాకా!, వారి త్యాగాలకు ప్రతిఫలములను అందించుగాకా!, వాటి ఫలితముగా హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నిజమైన బోధనలు అతి త్వరలో ప్రపంచంలో విస్తరించడాన్ని మనం కూడ చూచునట్టి భాగ్యాన్ని పొందుదుము గాకా!. మూర్ఖత్వం ప్రపంచం నుండి కనుమరుగు అవునుగాకా!. ఏకేశ్వరుడైన అల్లాహ్ సామ్రాజ్యం ప్రపంచంలో స్థిరపడును గాకా!.

ఈ అమరుల జనాజలను నేను నమాజుల తరువాత చదువించుతాను. వీరితో పాటు మరో ఇరువురు మిత్రుల జనాజ నమాజులు కూడ గలవు. వారిలో ఒకరు డాక్టరు కరీముల్లాహ్ జేర్వీగారు. వీరు సూఫి ఖుదాబక్ష్ జేర్వీ గారి కుమారులు. అమెరికాలో నివాసం ఉంటున్నారు. జనవరి 4వ తేదిన వీరు 83 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు.

వీరి తండ్రి ఖుదాభక్ష్ గారు 17 సంవత్సరాల వయస్సులో 1928లో ఖాదియానుకు చేరుకొని రెండవ ఖలీఫా గారి చేతిపై బైఅతు చేశారు. కరీముల్లాహ్ జేర్వీ గారు హజ్రత్ మలిక్ సైఫుర్రహ్మాన్ గారి అల్లుడు. చాలా విజ్ఞాన వంతులు. వీరు కొన్ని పుస్తకాలనుకూడ రచించారు. జమాఅతుకు సేవలందించు భాగ్యమును కూడ వీరు పొందారు. అల్లాహ్ తాలా వీరిని మన్నించుగాకా!, వీరిని కరుణించు గాకా!.

రెండవ జనాజ హజేర్వీ గారి శ్రీమతి అమతుల్లతీఫ్ హజేర్వీ గారిది. అనగా కరీముల్లాహ్ హజేర్వీ గారి శ్రీమతిగారే. వీరు కూడ అమెరికాలో ఉండేవారు. మలిక్ సైఫుర్రహ్మాన్ గారి కుమార్తే. జనవరి 6వ తేదిన తన భర్త మృతి చెందిన రెండవ రోజు 78 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

మృతురాలు వసియ్యత్ చేశారు. నేను ముందుగా తెల్పినట్లుగా వీరు మలిక్ సైఫుర్రహ్మాన్ గారి కుమార్తే. వీరి తల్లిగారి పేరు అమతుర్రషీద్ షౌకత్ గారు. ఈ షౌకత్ గారు రబ్వా నుండి ప్రచురించబడే మిస్బా సంచికకు సంపాదకులుగా కొనసాగారు. వీరు ఖాదియానులోనే జన్మించారు. చాలా విజ్ఞానంను కల్గిన వారు. విద్యావంతురాలు. ఎం.ఎస్.సి చేశారు. జమాఅతుకు కూడ సేవలందించు భాగ్యాన్ని పొందారు. అల్లాహ్ తాలా మృతురాలి పట్ల దయానుగ్రహాలతో వ్యవహరించుగాకా!. వీరి సోదరుడు మలిక్ ముజీబుర్రహ్మాన్ గారు తమ సోదరి మరియు బావ గారిని గూర్చి ఇలా వ్రాసారు. చాలా ప్రేమాభిమానాలను కురిపించే దంపతులు. వారు చాలా కష్టాలను ఎదుర్కొన్నారు. కాని ఎన్నడు కూడ ఏ విషయంలో ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. వారు ఏ ఒక్కరిని గూర్చిచెడుగా మాట్లాడుకోవడాన్ని నేను వినలేదు. ఇరువురు విజ్ఞానంలో సముద్రంలాంటి వారు. జీవితపు చివరి క్షణాల వరకు ప్రతి ఒక్కరితో ప్రేమగా వ్యవహరించేవారు. ప్రజల అవసరాలను తీర్చేవారు. అమితమైన ప్రేమాభిమానాలను కురిపించేవారు. అల్లాహ్ అనుగ్రహంతో సంతృప్తి కరమైన మరియు ఉత్తమమైన జీవితాన్ని జీవించారు. తమ సమాజంలో, పరిసర ప్రాంతాలలో ఇతరుల పట్ల చాలా మంచి ప్రభావాన్ని కల్గినవారు. పేరు ప్రఖ్యాతలు సాధించిన ఉత్తములు. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా!, వారిని కరుణించు గాకా!.

---

## హదీస్ షరీఫ్

హజ్రత్ అబూహురైరా (రజి) ఇలా తెల్పిరి: మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి:- రమజాన్ మాసం వచ్చినచో స్వర్గపు ద్వారములు తెరువబడును, నరకపు ద్వారములు మూయబడును. మరియు షైతాన్‌ను బంధించడం జరుగుతుంది.

**( బుఖారి కితాబు స్సౌమ్, అల్ యఖాలు రమజాన్ అవ్ షహరు రమజాన్)**

హజ్రత్ అబూహురైరా (రజి) ఇలా తెల్పిరి: మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి:- అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియజేయుచున్నాడు, మానవుని ప్రతి పని అతని కొరకు మాత్రమే, కాని రోజా నా కొరకు. నేనే స్వయముగా ఆ రోజాకు ప్రతిఫలమును. అనగా అతని పుణ్యమునకు బదులు అతనికి నేనే ప్రత్యక్షమగుదును. రోజా డాలు వంటిది. మీలో ఎవరైనా ఉపవాసము పాటించుచున్నచో వారు అశ్లీలములు పలుకరాదు. అల్లరి పనులు చేయరాదు. ఇతరులేవరైనా జగడ మాడినచో నేను ఉపవాసము ఉన్నానని తెలుపవలెను. అల్లాహ్ సాక్షిగా తెల్పుచున్నాను. ఉపవాసుని నోటి నుండి వచ్చు వాసన అల్లాహ్ సన్నిదిలో కస్తూరి సువాసన కన్నా పవిత్రమైనది. ఎందుకనగా అతను ఈ స్థితిని కేవలం అల్లాహ్ ప్రీతి కొరకు ఏర్పర్చుకొనెను. ఉపవాసునికి రెండు సంతోషములు గలవు. ఒక సంతోషం అతనికి ఉపవాస విరమణ సమయంలో కలుగగా, రెండవది ఉపవాసాల మూలముగా అతనికి అల్లాహ్ సామీప్యం లభించినప్పుడు కల్గుతుంది. **( బుఖారి)**

(12వ పేజి తరువాత) మీరు ఫలానా సమయమున ఫలానా విషయము తప్పుగా మాట్లాడిరని మీ చుట్టు ప్రక్కల ప్రజలు అనకుండా ఉండవలెను. మీ ప్రతి పదము, ప్రతి వాక్యము సత్యముతో నిండి వుండవలెను. ఒక అహ్మదీ మహిళ సత్యమునకు సామెతగా మారవలెను. మీ సత్యము ప్రతి ఒక్కరు అంగీకరించే విధంగా ఉండవలెను. ప్రతి ఒక్కరు కండ్లు మూసుకొని ఆలోచించకుండానే మీ ప్రతి మాటను విశ్వసించేటట్లు వుండవలెను. మీరు ఈ ప్రామాణికమును పొందినప్పుడు అహ్మదియ్య జమాఅత్ భావి తరాల సత్య ప్రామాణికములు కూడ ఎంత గొప్పగా మారుననగా వాటిని ఎవరు ఎదురించలేరు."

(ఉపన్యాసము జల్స సలానా యు.కె. 2005)

గౌ॥ సోదరీమణులారా!

మనము మన అహ్మదీ సమాజమును స్వర్గసీమగా మార్చవలెను. ఇందుకు మనపై గల గొప్ప బాధ్యత ఎమనగా పిల్లల వివాహ సంబంధములను కుదుర్చుతున్నప్పుడు బాల బాలికలకు అహ్మదీ వంశములలోనే వివాహ సంబంధములు చూడవలెను. శాసన నియమములను విస్మరించినచో ఇందులో అనేక సమస్యలు ఎదురు కావచ్చును. తద్వారా సంసార జీవితము దుర్భరమైపోవును. విశ్వాస పురుషుడు విశ్వాస స్త్రీని, విశ్వాస స్త్రీ విశ్వాస పురుషుణ్ణి వివాహము చేసుకోవలెనని పవిత్ర ఖుర్ఆన్‌లో ఎంతో స్పష్టమైన ఆదేశమున్నది. అహ్మదీ అమ్మాయిలు ఎల్లప్పుడు పవిత్ర ఖుర్ఆన్ ఈ ఆదేశమును గుర్తుంచు కోవలెను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్‌కు ఉపదేశిస్తు ఇట్లనిరి. అహ్మదీ అమ్మాయిల వివాహము అహ్మదియేతరులతో చేయించకండి. ఒక అనుచరుడు తన కూతురి వివాహము తన అహ్మదియేతర బంధువునితో చేయించుటకు అనుమతి కోరగా వారు (అ) చాలా అసంతృప్తిని వ్యక్త పరుస్తు ఇట్లనిరి.

"ఈ విషయము పూర్తిగా మా పద్ధతికి భిన్నమైనది. ఈ జమాఅత్‌లో లేని వ్యక్తికి మీరు మీ అమ్మాయిని ఇచ్చి వివాహము చేయడం పాపమగును." ఇంకా ఇట్లనిరి.

"ఇదే మీకు పరీక్ష సమయము. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనివ్వవలెను. అనుచరులు ధర్మము కొరకు తండ్రులు, పుత్రులను హతమార్చిరి. మీరు ధర్మము కొరకు ఒక సోదరి అసంతృప్తిని కూడ భరించలేరా....అహ్మది కాని అబ్బాయికి అమ్మాయిని ఇచ్చుట పాపమగును." (మక్తూబాత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) బనామ్ ఫజ్లుర్రహ్మాన్ గారు ఖాదియాన్ నుండి 17.04.1907)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"అమ్మాయి ఎక్కడ వివాహము చేసుకోదలచినదో లేదా ఆమె ఎక్కడ వివాహ సంబంధమును ఆశిస్తుందో ఆ బాలుడు అహ్మదీ అగుట అనివార్యమని అహ్మదియ్య జమాఅత్‌లో చూడబడును. ఎందుకనగా ఈ విషయములన్నిటి ఉద్దేశము పవిత్ర సమాజ స్థాపనే. పుణ్యములను స్థాపించుట, పుణ్య సంతానము పొందుట కూడ వీటి ఉద్ధేశము. అహ్మదీ బాలులు అహ్మదీ బాలికలను విడిచిపెట్టి అహ్మదీ బాలికలు అహ్మదీ బాలులను విడిచి బయటి వారితో వివాహము చేసుకున్నప్పుడు సమాజములో, వంశములో అశాంతి చెలరేగే ప్రమాదముంటుంది. నూతన తరాలు ధర్మము నుండి దూరమయ్యే ప్రమాదముంది. అందుకే ప్రాపంచిక విషయములలో సమానత్వమునకు ప్రాధాన్యత ఇచ్చినట్లే ధర్మములో కూడ సమానత్వమును చూపుట అనివార్యము. మనలోని కొందరు అమ్మాయిలు, అబ్బాయిలకు బయట నుండి వివాహములు చేసుకొను ఉల్లాసం ఎంతో ఎక్కువ వుంటుంది. ప్రత్యేకంగా ఈ స్వతంత్ర సమాజములో ఇటువైపు ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది. తమ ఇష్టానుసారము ఇతరులలో, ఇతర మతాలలో వివాహములు చేసుకొను సంఘటనలు ఇప్పుడు అధికమైనందున వ్యవస్థకు చింతన కలుగుతుంది."

(ఖుత్బా జుమా 24 డిసంబర్ 2004.ఖుత్బాతె మస్రూర్ సంపుటి 2 పుట 931)

హుజూర్ ఇంకా ఇట్లు ఉపదేశించిరి.

"ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిస్తాననే ఈ ప్రతిజ్ఞను ప్రతి అహ్మదీ ఎల్లప్పుడు గుర్తుంచు కోవలెను. నా ఏదేని పని వలన నా ధర్మము ప్రభావితమవుతుందనే భావన కలిగినప్పుడు తమ ప్రాపంచిక కోరికలు, పనులను ఒక సత్యమైన అహ్మదీ నిలిపివేయవలెను."

(ఖుత్బా జుమా 4 జూలై 2008.ఖుత్బాతె మస్రూర్ సంపుటి 6 పుట 267)

గౌ॥ సోదరీమణులారా!

ఈ కాలములో మనపై మోపబడిన ఒక పెద్ద, ముఖ్యమైన బాధ్యత దురాచారముల నుండి దూరముండుట. ఇస్లాంలో ప్రజలు స్వయంగా చేర్చిన దురాచారములు, క్రొత్త విషయములను దూరము చేయు బాధ్యత అల్లాహ్ తఆలా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అప్పగించెను. ప్రస్తుతం సమాజములో ప్రబలుతున్న దురాచారములలో కొన్ని ఇట్లు గలవు. వివాహ సందర్భమున చేయు దురాచారములు. ఉదా॥ వరకట్న వేదింపులు, బరీ ప్రదర్శన, మైదాకు ఆచారము, వివాహ వేడుకలలో వృథా ఖర్చులు, మృతులపై ఖుల్ చదవడం, దినాలు చేయడం, ఫాతిహా చదివిచండం, పిల్లల పుట్టుకపై దురాచారములు మొదలగునవి.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు నుడివెను. వృథా పనుల నుండి దూరముండువారే విశ్వాసులు. వృథా ఖర్చులు, అనవసర పనులు, దురాచారములు ఒక విశ్వాసి స్థాయికి తగవు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"అన్ని రకాల దురాచారములు, పాపములు, దుష్టత్వములు, మానసిక కోరికలను అల్లాహ్ తఆలా కొరకు వీడిన వ్యక్తి మోక్షము పొందెను"

(అహ్మది ఘైర్ అహ్మదిలో వ్యత్యాసము, రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 485)

మృతులపై చేయబడు దురాచారముల గురించి వారట్లు ఉపదేశించిరి.

"ఎవరైనా మృతి చెందినచో వివిధ రకాల దురాచారములకు పాల్పడుతారు...దురాచారములను పాటించుటలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను వ్యతిరేకించడంతో పాటు వారిని అవమాన పర్చినట్లు కూడ అగును....అనగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము సరిపోవడం లేదని భావిస్తున్నారు. చాలు అని భావించినచో తమ తరపున దురాచారములను ఎందుకు అవలంభిస్తారు."

(మల్ఫూజాత్ సంపుటి 3 పుట 316)

వివాహ సందర్భమున జరిగే దురాచారముల గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"పలువురు అవసరాన్ని మించి ఈ దురాచారములలో మునిగిపోయారని నాకు ఫిర్యాదులు అందు తున్నాయి. కావున నేను చాలా స్పష్టంగా తెలుపుతున్నాను. ఇటువంటి పనికిమాలిన దురాచారములను ఆచరించకండి, వీటికి స్వస్తి పలకండి. వివాహముల సందర్భమున అవసరాన్ని మించి ఖర్చు చేయడం, ప్రదర్శనలకు దిగడం, ధనమును చూపించడం వంటివి జరగకూడదు."

ఇంకా వారిట్లనిరి.

"అహ్మదియేతరులు ఎలాగూ చేస్తున్నారు. ఇప్పుడు కొందరు అహ్మదీయుల గృహములలో సైతం ఈ వృథా, పనికిమాలిన





దురాచారములను పాటించడం జరగుతుంది. లేదా కొన్ని కుటుంబములు

ఇందులో లీనమైనాయి. ఈ కాలపు ఇమామ్ ఉపదేశమును నమ్మి ఇటువంటి దురాచారముల నుండి దూరముండే బదులు సమాజాన్ని అనుసరిస్తు ఆయా దురాచారములలో చిక్కుకుంటున్నారు. మైదాకు ఆచారము సందర్భమున అవసరాన్ని మించి ఖర్చు చేయడం,పెద్ద పెద్ద విందుల నుండి మనము దూరముండవలెనని ఇంతకు ముందు కూడ నేను సూచించాను. ఇప్పుడు నేను చాలా స్పష్టంగా తెలుపుతున్నాను. ఈ పనికిమాలిన దురాచారముల నుండి దూరముండండి, వీటిని విడిచి పెట్టండి."

ప్రియతైన సోదరీమణులారా!

ఈ కాలము ప్రాపంచికమును అనుసరిస్తున్న కాలము. అల్లాహ్ తఆలా ఆదేశములను విస్మరించడం జరుగుతుంది. ధర్మము నుండి ప్రజలు దూరమవుతున్నారు. అంతేకాక ధర్మము, దేవుని పట్ల హేళన చేస్తున్నారు. మనము ప్రపంచమును ఈ మూర్ఖత్వము నుండి రక్షిస్తు ఏకైక దేవుని వైపు ఆహ్వానించడం మన కర్తవ్యము. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు ఉపదేశించెను. వివేకము, ఉపదేశము ద్వారా తమ ప్రభువు మార్గమునకు ఆహ్వానించుము, ఉత్తమ పద్ధతిలో వారితో చర్చించుము.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"తమ జాతి, తమ దేశ ప్రగతి, ఉన్నతి కొరకు తమ శక్తి సామర్థ్యములను వినియోగించండి. ప్రపంచీకులు తమ నిజమైన సృష్టికర్తను విస్మరిస్తు వినాశనము, విధ్వంసపు గుండం వైపు దూసుకె ళ్తున్నారు. కావున ఓ అహ్మదీ మహిళలారా! నేడు మీరే ఈ కాలపు స్త్రీల సాహసము, ధైర్యము, శ్రమ, వివేకమును తమలో కల్పించుకొని ఇస్లాం అందమైన బోధన ఉదాహరణను ప్రవేశపెట్టి ఈ ప్రపంచమును ఏకేశ్వరుడైన దేవుని వైపు తీసుకొనిరావడానికి తమ బాధ్యతను నిర్వహించగలరు....కనుక నేడు పీడిత మానవజాతిని రక్షించుటకు మొత్తం ప్రపంచాన్ని ఒకే దేవుని, ఒకే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, ఒకే అందమైన బోధన వైపు తీసుకొని రావడానికి తమలో పవిత్ర మార్పు పుట్టించుకోండి. తమలో సేవా స్ఫూర్తి కల్పించుకోండి. తమ సంతానమును కూడ చక్కగా తీర్చిదిద్దండి. తద్వారా వారు కూడ ఈ పుణ్యములను ఎల్లప్పుడు శాశ్వతంగా కొనసాగించగలరు. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) స్త్రీల లో ఇదే స్ఫూర్తిని కలిగించుట వైపు సూచిస్తు ప్రతి అహ్మదీ మహిళలనుద్దేశించి ఒక సందర్భమున ఇట్లనిరి. "అహ్మదీ స్త్రీలు త్యాగము చేసినచో, తమలో ధార్మిక సేవ స్ఫూర్తిని పుట్టించుకున్నచో ప్రపంచము లోని ప్రతి కోణలో అగ్ని రాజేయగలరు. ఎందుకనగా మీ ధ్వనిలో ఒక బాధ వున్నది, ఒక భావోద్వేగ మున్నది. బాహ్యముగా పురుషులే ధార్మిక సేవలు చేస్తుండవచ్చును. కాని వాస్తవానికి మీరే వారితో పని చేయించినవారవుతారు. నిశ్చయముగా మీరు ధైర్యము చేస్తూ ధర్మము కొరకు ప్రతి త్యాగము చేయుటకు సిద్ధమైనచో మీలో ఇంకా కొందరు మహిళలు జీవించివుండగానే ఇస్లాం విజయవంతమగునని మీకు నమ్మకము కలిగిస్తున్నాను. మీరు ఈ ప్రపంచములో అల్లాహ్ తఆలా ప్రీతిని పొందెదరు, పర లోకములో కూడ దాని వరములకు వారసులగుదురు. తద్వారా ఇస్లాం విజయము సాధించినట్లు మీరు ప్రత్యక్షముగా వీక్షించగలరు. కావున ఈ పని మీ చేతిలో వున్నది. ఇప్పుడు మీరు కోరినచో ఈ పనిని మీరెంతో సులభంగా చేయవచ్చును."

(అల్ఇజ్‌హారు లిజవాతిల్ ఖిమారి పుట 186)

గౌ।। మహిళలారా!

మనము భారత దేశ పుణ్య భూమి నివాసులము. ఇక్కడే హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ప్రభవించిరి. అందుకే మనము ప్రపంచవ్యాప్త అహ్మదీ స్త్రీలకు ఆదర్శంగా వుండవలెను. మనము ఒక క్రమశిక్షణ గల సంతానమును జమాఅత్ కొరకు ప్రవేశపెట్టుతున్నామని అందుకు మనము సదా కృషి చేయవలెను. అల్లాహ్ తఆలా నన్ను, మిమ్ములను తమ తమ బాధ్యతలను ఉత్తమ రీతిలో నెరవేర్చుటకు అనుగ్రహించుగాక! ఆమీన్.

వ ఆఖిరు దావానా అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్

**రమజాన్ మాసపు ప్రాముఖ్యత:**

రమజాన్ మాసము చిగురించే విశ్వాసుల కోరికలు వాటిని నెరవేర్చుకోవాలనే ఆర్భాటాలు, భయ, భక్తి కలయికల వాతవరణం, జీవితాన్ని సస్యశ్యామలం చేసే దైవ కారుణ్యాల జడివానలు, దైవానుగ్రహపు చల్లని గాలులు, పూతోటను తలపించే వర్ణ కలయికల వస్త్రములు, వాటి నుండి వెదజల్లే సువాసనలు, భక్తి పారవశ్యంతో నిండిన ధరిత్రి, ఉప్పొంగే ఆనందముతో చిన్నారుల ఉరుకులు పరుగులు, కృతజ్ఞాత భావంతో ఆలపించే మధురాతి గానాలు, నాస్తికులను సైతం తన్మయం చేసే ఆహ్లాదకరమైన వాతవరణం, రేయిభవళ్ళు తేడా తెలియని దినములు ,ఇతర జాతులను సైతం మంత్రముగ్ధుల్ని చేసే ఆహాభావాలు, నిర్జివున్ని కూడ సజీవునిగా మార్చే శక్తి, సామర్థ్యాలు గల పక్షములు, విజయవంతపు సుదీర్ఘ జీవనమునకై ఆరాధనలలో లీనమైయ్యే నవ యువతి, యువకుల కోలహలములు, ఉవ్విలూరే వారి ఉత్సాహం. దైవాన్ని పరవశింప జేయాలనే తపన గల వారి ఉపవాస దీక్షలు, ఇంటింటిలో దైవ గ్రంథ పారాయణం, ఫర్జ్, నఫిల్‌ల భావ భేదములు తెలియనివిగా సలుపె ప్రార్ధనలు, దైవానందము కోసం చేయు ధాన ధర్మములు, హృదయ కపటములను వీడి పరస్పరం పలకరించుకొనే విరోధులు. అభిరుచులను పంచుకునే పసందైన వంటకాలు. స్వర్గ సీమను తలపించే గృహముల అలంకరణ, దైవ దూతల నిలయముగా కనిపించే పరిశుద్ధతలు, అస్సలాము అలైకుం, ముభారక్ అల్లాహ్‌ల దీవనలతో నిండే భూమండలం, దైవ నామ స్మరణతో మార్మోగే మస్జిద్‌లు, మొత్తమునకు పరలోకమును ఊహింప జేసే మధురాతి మదురమైన మాసం, ఒక మనస్సున్న మాసం, ధార్మిక ప్రియుల ప్రియమైన మాసం, మానవ విలువలకు నెలువైన మాసం మన రమజాన్ మాసం.

వాస్తవానికి ఈ మాసపు ప్రతి పగలు ఒక పవిత్ర దినముగా మరియు ప్రతి రేయి ఒక శుభప్రదమైన రాత్రిగా చెప్పుకోవచ్చును. పగలు ప్రకాశవంతం కాగానే అసంఖ్యాకమైన భక్త జనం తమ ప్రభువైన అల్లాహ్ ప్రీతిని, అనుగ్రహంను పొందడం కొరకు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షను పాటిస్తూ, ధర్మ బద్ధమైన తమ జీవన కోరికలను, అవసరాలను త్యజించి, ఏకాంత సమయమును ఏర్పర్చుకొని దైవ ధ్యానంలో లీనమైపోతారు. సంధ్యవేళ తదుపరి చీకటి వ్యాపించగానే దైవాజ్ఞానుసారం ఉపవాస దీక్షను విడిచి మరుసటి దినపు దీక్ష కోసం అల్పహారం తీసుకొని దైవ సమక్షంలో నిలబడి దైవ గ్రంథ పారయణంను ఆలకిస్తూ, ఆయన సోత్రములోని మాధుర్యమును ఆస్వాదిస్తూ వారి హృదయాలను గాజు దీపాల వలే ప్రకాశింప జేసుకొని రాత్రి సమయంలో తళ తళలాడే ఆకాశపు తారల వలే తమను తాము దైవ కారుణ్యంతో ఉజ్వలింప జేసుకుంటారు.

చంద్రమాసమును అనుసరించి ఇస్లాంలో ఏర్పర్చిన మాసాలలో 9వ మాసం రమాజాన్. ఒక ప్రత్యేక నియమ సంకల్పముతో సూర్యోద యమునకు పూర్వం నుండి సాయం కాలం సూర్యాస్తమయం వరకు పూనిన ఉపవాస దీక్షనే రోజా అంటారు. దీని నియబద్దతే మానవునిలో పవిత్రతను పెంపొందించును. ఈ మాసంలో ఉపవాస దీక్ష చేయువారికి దేవుని సర్వ కృపావరములు నొసంగబడును

ఈ మాసముకున్న ప్రత్యేకతను గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్ గ్రంథములో ఈ విధముగా వివరించడం జరిగినది.

"రమజాన్ ఖుర్ఆన్ గ్రంథమును అవతరింప జేసిన మాసం, ఖుర్ఆన్ సకల మానవాళి కోసం సంపూర్ణ సన్మార్గం. అందులో సన్మార్గంను చూపే ధర్మాధర్మాల వ్యత్యాసమును విడమర్చి చూపే స్పష్టమైన బోధనలు గలవు. ఈ మాసాన్ని పొందిన వారు తప్పని సరిగా ఈ మాసంలో ఉపవాసములు పాటించాలి. "

అనగా అనంత కరుణామయుడు, కృపాశీలుడైన అల్లాహ్ మానవుల మార్గదర్శనం కోసం ఈ మాసంలో దైవ వాణి యొక్క ప్రథమ కిరణంను హజ్రత్ జిబ్రాయిల్ అలైహిస్సలాం ద్వారా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హృదయంలో వేసి వారి హృదయాన్ని ప్రకాశింప జేసిరి. అంతేగాకా ఈ మాసంలో అత్యంత విలువైన ఒక రాత్రి గలదు. ఈ ఒక్క రాత్రిలో వేల మాసములను మించిన శుభములు గలవని, ఆ రాత్రినే లైలతుల్ ఖద్ర్ అని పేర్కొంటూ, దానికి గల ప్రత్యేకతలను సంతరింప జేస్తూ ఒక సూరాను "సూరతుల్ ఖద్ర్" గా అవతరింప జేసి ఖద్ర్ గా నామకరణం చేయడమైనది.

అందులకే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ మాసం రాక ముందే వారి అనుచరులను, సహచరులను ఈ మాసపు ఖజానాల నుండి లాభములు పొందుటకు సిద్ధం చేసేవారు. ప్రవక్త గారి ఆదర్శాన్ని అనుసరించడంలోనే దైవ ప్రీతి ఉన్నందున మనము కూడ నిష్టపరులమై ఆ ఆదర్శాన్ని ఆచరించుతూ దైవ ప్రీతిని పొందుటకు ప్రయత్నించవలెను.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
తెలుగు వార పత్రిక
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thu, 30 MAR, 06,13, 20 APR 23 Issue No.13,14,15, 16.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

## లజ్న ఇమాయిల్లాహ్ (మహిళల) క్రొత్త శతాబ్ది ఆరంభము - మన బాధ్యతలు

(గత సంచిక తరువాత) తల్లులకు ఈ విషయము వైపు దృష్టి సారించాలని తెలుపుతు హుజూర్ ఇట్లనిరి.

"ఏ వ్యాకులతను ప్రాపంచిక విద్య కొరకు చూపుతారో అదే వ్యాకులత పిల్లల ధార్మిక విద్య కొరకు కూడ ప్రదర్శించవలెను. అనంతరం ఇందుకు కృషి కూడ చేయవలెను."(ఉపన్యాసము జల్సా సాలానా యు.కె. 2018)

గౌ॥ మహిళలారా!

హజ్రత్ మసీహ్ మౌఊవూద్ అలైహిస్సలాం పుస్తకముల పఠనము ధార్మిక విద్యను పెంచుకొనుటకు ఉత్తమ మార్గము. వారి పుస్తకములు పవిత్ర ఖుర్ఆన్ విశ్లేషణ. హజ్రత్ ముస్లిహ్ మౌఊవూద్ (రజి) ఇట్లనిరి. ఏ వ్యక్తిపై దేవదూతలు అవతరిస్తున్నవో ఆ వ్యక్తి రచించిన పుస్తకములను పఠించినవారిపై కూడ దేవదూతలు అవతరించెదరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను మనము తరచుగా పఠిస్తుండవలెను. ఎందుకనగా ఇవి ఆధ్యాత్మిక నిధులు. ఇవి ఆధ్యాత్మిక ప్రగతి, అన్ని రకాల మోసము, అపోహల నుండి దూరముండుటకు మార్గము. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచనల గురించి ఇట్లు ఉపదేశించారు.

"అల్లాహ్ తఆలా శక్తి నాకు తోడుగా లేకున్నచో నేను ఒక్క అక్షరం కూడ వ్రాయలేను. వ్రాస్తున్నప్పుడు దేవుని ఆత్మ ఈదుతున్నట్లు అనేకసార్లు చూశాను. కలము అలసిపోతుంది. కాని లోపల ఉత్సాహము అలసటకు గురి కాదు. ఒక్కొక్క అక్షరం దేవుని తరపున వస్తుందని మనసు భావిస్తుంది."

(మల్ఫూజాత్ సంపుటి 2 పుట 488 ముద్రణ 2003 రబ్వా)

మరో సందర్భమున వారు అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి.

"దేవుని అవతారులు, ప్రవక్తల మాటలను శ్రద్ధగా వినని వాడు, అతని రచనలను శ్రద్ధతో చదవని వాడు కూడ గర్వములో నుండి కొంత భాగము పొందెను. కావున గర్వములోని ఏ ఒక్క భాగము కూడ మీలో వుండకుండా మీరు ప్రయత్నించండి. తద్వారా మీరు నాశనం కారు. ఈ విధంగా మీరు మీ కుటుంబ సభ్యులతో సహా మోక్షము పొందగలరు."

(నుజూలుల్ మసీహ్. రూహాని ఖజాయిన్ సంపుటి 18)

మనకు సూచనలిస్తు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"జమాఅత్‌లోని నవయువకులలో ప్రాపంచిక విద్యతో పాటు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను పఠించు ఆసక్తి, వాటిని సద్వినియోగం చేసుకొను ఉత్సాహము వుండవలెను. పరిశోధనలు చేస్తున్నవారు, వివిధ అంశాలలో రిసెర్చ్ చేస్తున్న విద్యార్థులు తమ ప్రాపంచిక విద్యను ఈ ధార్మిక విద్య, పవిత్ర ఖుర్ఆన్‌తో కలిపి చూసినప్పుడు క్రొత్త క్రొత్త మార్గదర్శకాలు కనిపించును. విభిన్న పద్ధతులలో పని చేయు అవకాశములు వారికి అందుబాటులోకి వచ్చును. వీటిని వారి ప్రాపంచిక ప్రొఫెసర్లు చెప్పలేరు. ఇదే విధంగా మా వయసు పెరిగి పోయినది, ఇక మేము విద్యను పొందలేమని పెద్ద వయస్కులు కూడ భావించరాదు. వారు ఇటువైపు శ్రద్ధ చూపవలసిన అవసరమున్నది."

(ఖుత్బా జుమా 18 జూన్ 2004)

గౌ॥ శ్రోతలారా!

నేటి కాలము వస్తువుతో కూడినది. షైతాన్ తన సర్వ శక్తి యుక్తులతో దాడి చేస్తున్నది.. చాలా దుష్టత్వములు ఇంటర్నెట్, సోషల్ మీడియా ద్వారా సాధారణమై పోయాయి. యువతరం ఈ దుష్ప్రవర్తనల తో కూడిన దుష్టత్వములలో తమ విలువైన సమయమును వృథా చేసుకుంటున్నది. మనము మనతో పాటు మన పిల్లలను ఈ దుష్టత్వముల నుండి రక్షించుకొనుటకు ప్రయత్నించుట మన అతి పెద్ద బాధ్యత. నేటి దుష్టత్వములను మీడియాలో చూసి వాటి వలలో చిక్కుకోకూడదు. మన ఐదవ ఖలీఫా అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారిట్లు తెలిపిరి.

"గృహములలో టెలివిజన్ ద్వారా చూపిస్తున్న పనికిమాలిన, వృథా చిత్రములు, ప్రసారాలు మొదలగునట్టివి మానవులను ప్రత్యేకంగా నవయువకలైన బాల బాలికలను పాపములలోకి నెట్టివేస్తున్నాయి. కొన్ని అహ్మదీ కుటుంబములు కూడ వీటిలో చిక్కుకుంటున్నాయి. మొదట ఉజ్వల ఆలోచన పేరుతో ఈ చిత్రములను చూస్తారు. తర్వాత కొన్ని దురదృష్టమైన కుటుంబములు నిజంగానే ఆయా చెడులలో నిమగ్నమైపోతాయి. ఈ వ్యభిచారము మెదడుతో పాటు కళ్ల వ్యభిచారము కూడ అగును. ఇదే వ్యభిచారము పెరుగుతు పెరుగుతు ఆచరణీయ పాపములలో నెట్టివేయును. ఆరంభములో జాగ్రత్తలు పాటించని తల్లిదండ్రులు సమస్య చేయి దాటిపోయినత తర్వాత మా సంతానము చెడిపోయిందని ఆందోళన చెందుతుంటారు....చెడు ప్రసారాల సమయమున పిల్లలను టి.వి.ముందట కూర్చోనివ్వకండి. ఇంటర్నెట్‌ను గమనిస్తు వుండండి."

(ఖుత్బా జుమా 23 ఏప్రిల్ 2010)

ఇలాగే లజ్జను పాటించుట కూడ ఒక అహ్మదీ స్త్రీ, అమ్మాయికి చాలా ముఖ్యమే. లజ్జ విశ్వాసము లోని ఒక భాగము. లజ్జ అనే ప్రవర్తనల వలన స్త్రీ ముసుగు ధరిస్తుంది. లజ్జ అనేది అదృశ్యమైన చోట పవిత్రత, పతివ్రతకు ఎలాంటి నమ్మకముండదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతటి ప్రియమైన విషయమును మనకు తెలిపినారనగా **అల్‌హయాఉ ఖైరున్ కుల్లుహు** అనగా లజ్జత సర్వము మేలే. స్త్రీ జాతికి అన్నిటికంటే ఎక్కువ అన్నిటికంటే పెద్ద శత్రువు నిర్లజ్జతయే. మనము పైపైన ముసుగు ధరించినను అంతరముగా లజ్జత లేనిచో బాహ్య ముసుగుకు ఎలాంటి ప్రాధాన్యత లేదు.

హుజూర్ ఇట్లనిరి.

"తమ వస్త్రధారణను లజ్జతో అలంకరించుకోండి. ముసుగు ధరించు వయసుకు చేరిన వారు తమ వస్త్రధారణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి. కోట్, ముఖ తెర మొదలగు వాటితో పాటు ముసుగుతో దుస్తులు ధరించుటకు ప్రయత్నించండి."

(ఉపన్యాసము జల్సా సలానా యు.కె. 2005)

ముసుగు ఎలా ధరించాలో సూచిస్తు వారిట్లనిరి.

"లజ్జత అనేది లేనంత వరకు ముఖము కప్పుకోవడంతో మాత్రమే ముసుగు ధరించినట్లు కాదు. స్త్రీ, పురుషుడు, అమ్మాయి, అబ్బాయిలు పరస్పరం కలివిడిగా తిరగకూడదు. స్త్రీ ముసుగు పవిత్ర ఖుర్ఆన్ ఆదేశానుసారము ఉండవలెనని ఎల్లప్పుడు గుర్తుంచుకోండి. అనగా మహిళ బయటికి వెళ్లినప్పుడు ఎలాంటి అందము, సౌందర్యము ఇతరులకు కనిపించకూడదు."

(అల్ ఫజ్ల్ ఇంటర్నేషనల్ 12 ఆగస్టు 2011)

గౌ॥ సోదరీమణులారా!

సత్యము ఎలాంటి ప్రాథమిక విషయమనగా మానవుడు దానిని అలవర్చుకున్నచో క్రమేణ దుష్టత్వములన్నియు దూరమైపోతాయి. కావున మనము కూడ సత్యమును పాటిస్తు మన సంతానముకు కూడ దీనిని ఉపదేశిస్తుండుట మన కర్తవ్యము. ఎందుకనగా ఒక పిల్లవాడు వయసు వచ్చేంత వరకు తన తల్లి ఆచరిస్తున్నదే నేర్చుకొనును. అందుకే హాస్యముగా అయినను ఎన్నడు అబద్ధము చెప్పకూడదు. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు బోధించెను. فَاجۡتَنِبُوا الرِّجۡسَ مِنَ الۡاَوۡثَانِ وَ اجۡتَنِبُوۡا قَوۡلَ الزُّوۡرِ (అల్‌హజ్:31) అనగా కనుక మీరు విగ్రహారాధన అసత్యము నుండి దూరముగా నుండుడు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలం ఇట్లనిరి.

"పవిత్ర ఖుర్ఆన్ అబద్ధమును కూడ ఒక మలినము, దుష్టమైనదిగా అభివర్ణించెను."

అహ్మదీ మహిళలనుద్దేశించి మన ఐదవ ఖలీఫా గారిట్లనిరి.

"కావున ప్రతి అహ్మదీ అసత్యమునకు విరుద్ధంగా పోరాడవలెను. తమను తాము మీరెంతగా సత్యమును అలవర్చుకోవలెననగా (10వ పేజీలో )

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz